0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 09 విశాఖపట్నం, 07 అక్టోబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

ఢిల్లీలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనపై సదస్సు: సీఎం జగన్

ఢిల్లీ: ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సులో సీఎం జగన్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గడిచిన నాలుగు దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాద సమస్యపై పోరాడుతోంది. ఈ ప్రాంతాల్లో జాతీయ విధానం, కార్యాచరణ ప్రణాళిక ప్రకారం తీసుకున్న చర్యలు, అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రజల హక్కుల పరిరక్షణ వంటి బహుముఖ విధానం-సానుకూల ఫలితాలను అందించింది.

కేంద్ర హోంమంత్రిత్వశాఖ మద్దతుతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటోంది.

మా ప్రభుత్వం అనుసరించిన వ్యూహాల వల్ల రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద హింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. మొదట్లో ఆంధ్రప్రదేశ్‌లోని 5 జిల్లాల్లో విస్తరించిన మావోయిస్టు కార్యకలాపాలు ఇప్పుడు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ప్రభుత్వం తీసుకున్న

(మిగతా 2లో)

విమానాశ్రయం పునరుద్ధరణ పనులపై రాజ్‌నాథ్‌తో జివిఎల్ భేటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపి రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మరియు రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమానేను కలిసి ఇండియన్ నేవీ నియంత్రణలో ఉన్న విశాఖపట్నం విమానాశ్రయంలో చేపట్టనున్న ప్రతిపాదిత రన్‌వే యొక్క రీనర్చేసింగ్ కారణంగా నవంబర్ 15, 2023 నుండి ఏప్రిల్ 1, 2024 వరకు రాత్రి 9.00 నుండి ఉదయం 8.00 గంటల మధ్య రన్‌వేని మూసి వేయాలని నిర్ణయించారని, ఇది విశాఖ వాసులకు చాలా ఇబ్బందికరమైన చర్య అని తెలియజేశారు.

4-5 నెలల పాటు ఎయిర్ పోర్ట్ రన్‌వే మూసివేయడం వల్ల వ్యాపార కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, రన్‌వే మూసివేత సమయంలో పలు విమానాలు రద్దు కావడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతారని అందువలన ఈ విషయంలో రక్షణ మంత్రి, రక్షణ కార్యదర్శి జోక్యం చేసుకోవాలని వారిని జీవీఎల్ కోరారు.

ఆధునిక పద్ధతులు మరియు సాంకేతికతలను అనుసరించడం ద్వారా విశాఖపట్నం విమానాశ్రయంలో

(మిగతా 2లో)

చంద్రయాన్ విజయం దేశానికే గర్వకారణం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలం, దాక మర్రిగ్రామం, రఘు కాలేజీలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం, ఆధ్యర్యాన భీమిలి మండలం దాక మర్రి, రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా 4 రోజుల పాటు జరుగనున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

ఎస్ డి ఎస్ ఇ, షార్, ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ జి.రమేష్ బాబు, కార్యక్రమం విశాఖ రీజియన్ సబ్ కమిటీ చైర్మన్ జి.అప్పన్న తదితరులతో కలిసి మంత్రి అమర్నాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు.

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, అనేక అంతరిక్ష పరిశోధనల నేపథ్యంలో ఇస్రో, షార్ దేశానికే గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. చంద్రయాన్విజయవంతం కావడంతో శాస్త్ర సాంకేతికపరిజ్ఞానం ఎంత గొప్పదో ఇప్పటి రుజువైందని తద్వారా ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని స్పష్టం చేశారు. అంతరిక్ష

(మిగతా 2లో)

ఫలవంతమైన ప్రధాన కార్యదర్శి పర్యటన

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో గత నెల 09వ తేదీన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పర్యటన జిల్లాకు సత్ఫలితాన్ని ఇచ్చింది. ప్రధాన కార్యదర్శి జిల్లాలో సమీక్ష అనంతరం ఇక్కడి భౌగోళిక పరిస్థితులు, గిరిజనుల ఇబ్బందులు పట్ల చలించి ప్రాధాన్యతేతర నిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులకు రూ.20 కోట్లు విడుదల చేసారని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించటం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ప్రాధాన్యతేతర నిర్మాణాల బిల్లులు ఇప్పటివరకు రూ.71 కోట్లు చెల్లించగా

ప్రధాన కార్యదర్శి పర్యటన అనంతరం కేవలం 15 రోజులలో రూ.కోట్లు విడుదల చేసి గిరిజనుల పట్ల, ఏజన్సీ అభివృద్ధి పట్ల సీఎస్‌కున్న ఆసక్తి కనపడుతోందని, మిగిలిన బిల్లులు కూడా త్వరగా మంజూరు చేస్తారన్న ఆశా భావాన్ని కలెక్టర్ వ్యక్త పరిచారు. జిల్లాలోని 22 మండలాల ఫరిధిలో ఈ మొత్తాన్ని చెల్లించటం జరిగిందన్నారు. ఆ నిధులతో జిల్లాలో

(మిగతా 2లో)

డిజిలాకర్‌లో ఇంటర్ మెమో - బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సర్కార్ ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం వేచిచూడాల్సిన అవసరం లేకుండా డిజిటల్ విధానంలో సర్టిఫికెట్లు ఉంచింది. ఫలితాలు విడుదలై సర్టిఫికెట్లు ముద్రణ ఇంకా పూర్తికాకపోవడం, విద్యార్థులకు చేరడంలో ఈ ఏడాది జాప్యం జరిగింది. అయితే ఉలోగా పలు ఉన్నత విద్యా కోర్సులకు ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న ఇంటర్ విద్యామండలి కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ యాప్ డిజిలాకర్‌లో ఇంటర్ పాస్ సర్టిఫికెట్లతో పాటు పలు రకాల సర్టిఫికెట్లను అందుబాటులో ఉంచింది. దీనికి సంబంధించి ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ వివరాలు అందించారు.

ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్‌తో పాటు మైగ్రేషన్ సర్టిఫికెట్ సహా మరికొన్ని సర్టిఫికెట్లను డిజిలాకర్‌లో అందుబాటులోకి ఉంచింది. 2014 నుంచి 2023 ఏడాది వరకూ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందుబాటులో ఉంటాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి తెలిపారు. విద్యార్థులు వారి అవసరాల కోసం డిజిలాకర్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో రవాణా శాఖకు సంబంధించి పలు కార్డుల స్థానంలో డిజిలాకర్‌లో డిజిటల్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం. తాజాగా ఇంటర్ సర్టిఫికెట్లను కూడా డిజిలాకర్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఇంటర్ ఫెయిలైనా మళ్లీ రీఅడ్మిషన్ తీసుకునే చాన్స్ కల్పించిన సర్కార్ :

రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థుల సంఖ్యను పెంచడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుంది. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెంచడం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందే పథకాలను విస్తృతంగా ఉపయోగించుకునేలా సౌకర్యాలు కల్పిస్తుంది. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మరో చక్కటి అవకాశాన్ని

(మిగతా 2లో)

జగన్ ముఖ్యమంత్రి కావల్సిందే - అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసి ఒక్కటై జగన్మోహన్ రెడ్డిని ఢీకొనేందుకు ప్రయత్నిస్తున్నాయని, కానీ వారి ప్రయత్నాలు సఫలం కావని, ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, సుపరిపాలన కొనసాగాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న 'ఎందుకు ఆంధ్రకి జగనన్న కావాలి' అన్న కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులకు వివరించే కార్యక్రమంలో భాగంగా కసింకోటలో కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని, పైగా ఆయన ఇచ్చిన హామీలన్నీ అమలుకు నోచుకోలేదని అన్నారు. అదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన

హామీలు 98% అమలు అయ్యాయని అన్నారు . బాబు మోసాన్ని చూసి ప్రజలు ఓట్లు వేస్తారా? హామీలు నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేస్తారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే పథకాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అమర్నాథ్ హామీ ఇచ్చారు. తమ పార్టీ అమలు చేస్తున్న పథకాలతో పాటు, మరికొన్ని ఇతర పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి, వాటిని అమలు చేస్తానని చెప్పి, ప్రజలను మళ్లీ మోసం చేయడానికి సిద్ధపడుతున్నాడని అమర్నాథ్ విమర్శించారు.

11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'ఎందుకు ఆంధ్రకి జగనన్నే కావాలి' కార్యక్రమంలో

(మిగతా 2లో)

సురక్షలో కీలక అంశాలు వివరించిన బొత్స

విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఇతర వైద్య శిబిరాల కంటే ఎంతో ప్రత్యేకమైనవని, ఈ శిబిరాల్లో నిర్వహించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారంతో ప్రతి వ్యక్తికీ ఒక హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ ప్రొఫైల్ ఆయా వ్యక్తులకు భవిష్యత్తులో ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు నిర్వహించే వైద్య చికిత్సల సందర్భంగా ఇది ఎంతో కీలకంగా వుంటుందన్నారు. శిబిరాల్లో అందజేసే హెల్త్ ప్రొఫైల్‌ను ప్రతిఒక్కరూ భద్రపరచి జాగ్రత్తగా వుంచుకోవాలని సూచించారు.

గుర్ల మండలం చింతలపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం సందర్శించి శిబిరం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పలు స్టాళ్లను సందర్శించి, వైద్యులతో మాట్లాడి యీ శిబిరాల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. కంటి వెలుగు కింద ఇద్దరు మహిళలకు కళ్లద్దాలు అందజేశారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న పలువురికి ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలు ఆరోగ్యంగా వుండాలని, వారి ఆరోగ్య అవసరాలు తీర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమం గతంలో ఎన్నడూ జరగలేదని మంత్రి చెప్పారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వాటిని నెరవేర్చడమే ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ శిబిరాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.

విజయనగరం ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పరిష్కరించి నయం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరాల్లో పరిష్కరించలేని ఆరోగ్య సమస్యలను పైస్థాయి ఆసుపత్రులకు సిఫారసు చేసి అక్కడ నయం చేసే బాధ్యత తీసుకుంటారని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అంతకు ముందు వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలందరికీ వైద్య పరీక్షలు పూర్తయ్యే వరకు శిబిరం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.గౌరీశంకర్, ఆర్.డి.ఓ. అప్పారావు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శిర అప్పలనాయుడు, డి.ఎస్.పి. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్య వ్యక్తి అభివృద్ధికి ప్రధాన కారకంగా నిలుస్తుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్య వ్యక్తి అభ్యున్నతికి, కుటుంబ స్థితిగతులను మార్చడానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని మారిషస్‌లో స్థిరపడిన భారతీయుడు దేవ దాలయ్య అన్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ నుంచి మారిషస్‌కి వలస వెళ్లిన తమ పూర్వీకుల సంగ్రహ జీవిత ప్రస్థానాన్ని వివరిస్తూ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవ్ దాలయ్య మాట్లాడుతూ 1865లో తమ పూర్వీకులు విశాఖ నుంచి మారిషస్‌కి ఓడలో వలస వెళ్లిన విధానం అక్కడ స్థిరపడి అభివృద్ధి సాధించిన పరిస్థితులను వివరించారు. నేడు తమ కుటుంబ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా విభిన్న దేశాలలో స్థిరపడడం విద్య, వైద్య, న్యాయ, వ్యాపార, రాజకీయ రంగాలలో ఉన్నతంగా ఎదగడం సాధ్యపడిందని అన్నారు. దీనంతటికీ ఏకైక

(మిగతా 2లో)

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ ఆరోగ్య భద్రత - ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 39వార్డ్ డా॥ వై.ఎస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మౌలాలి పంజా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసమే ప్రతిష్టాత్మకంగా మన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణ పరిపాలన అందిస్తున్నారని తెలియజేసారు.

ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ని విడుదల చేసిన తదుపరి ఏయే డాక్టర్స్ ఎలా ప్రజలతో మమేకమవుతున్నారో స్వయంగా వెళ్ళి తనిఖి చేసి ప్రజలందరికీ మేలు చేయాలని కోరారు.

గత ప్రభుత్వంలో కేవలం 900 వ్యాధులకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తించేదని, నేడు మన ప్రభుత్వ పాలనలో 3264 వ్యాధులకు వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం వర్తింప జేసినందుకు సీఎం జగన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అంతే కాకుండా ఏదైనా వ్యాధి వైద్యం ఆరోగ్యశ్రీలోకి రానియెడల హాస్పిటల్‌లో వైద్యం చేయించుకునే దానికి సంబంధించిన బిల్స్ సి.యం.ఆర్.ఎఫ్ ద్వారా రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.

నేటి ఈ ఉచిత వైద్య శిబిరంలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అందులో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎస్కెఎంఎల్ చైర్మన్ & మండల అధ్యక్షులు కొల్లి సింహాచలం, మండల ప్రెసిడెంట్ & స్టేట్ డైరెక్టర్ సీతల వాసు, మాజీ కార్పొరేటర్లు పచ్చిరపల్లి రాము, ఉమామహేశ్వర రావు, గోడే నరసింహాచారి, వార్డ్ కార్పొరేటర్స్, వార్డు ప్రెసిడెంట్స్ సన్యాసి రావు, మాణిక్యాల రావు, స్టేట్ డైరెక్టర్లు నవపల రవీంద్ర, రీసు అనురాధ, ప్రసాద్ రావు, సిటీ సెక్రటరీ అదివిష్ణు, ఎస్కెఎంఎల్ ట్రస్టీ బెహరా వెంకటరత్నం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబుఖాన్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, పెంటపల్లి సత్యనారాయణ, ఎర్రబిల్లి ప్రభాకర్, బుల్లెట్ రవి, నలీం, సతీష్, సారిపిల్లి అరుణ, బంగారమ్మ, కమలుద్దీన్, సంతోష్, శ్యామ్, సురేష్, మెడికల్ సిబ్బంది, ఎఎన్ఎమ్, ఆశా వర్కర్స్, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్స్, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందమే ఆదర్శం

ఈలోకంలో ప్రతీది నాకు ఆదర్శమే!
పడగొట్టిన వాడి పైన పగ పట్టకుండా
దారం దారం పోగేసుకొని మరో గూడు
కట్టుకొనే సాలెపురుగు నాకు ఆదర్శం!
ఎన్ని సార్లు పడినా పొరుషంతో మళ్ళీ
లేచే అలలు నాకు ఆదర్శం!
మొలకెత్తడం కోసం భూమిని సైతం
చీల్చుకొనివచ్చే మొక్క నాకు ఆదర్శం!
ఎదురుగా ఏఅడ్డంకులున్నా లక్ష్యం
వైపే దూసుకెళ్లే బాణం నాకు ఆదర్శం!
ప్రత్యర్థి పెద్దదైనా సరే సూర్యుడిని
సైతం కప్పి ఉంచే మేఘాలు నాకు
ఆదర్శం!
అసాధ్యం అని తెలిసినా ఆకాశాన్ని
అందుకోవాలని ప్రయత్నించే గాలి
పటం నాకు ఆదర్శం!
బురదలో పుట్టినా తానున్న పరిసరాల
చుట్టూ పరిమళాలు నింపే కమల
పువ్వు నాకు ఆదర్శం!
ఎంతటి వేడిని అయినా తాను
భరిస్తూ మనకు మటుకు చల్లని
నీడనిచ్చే చెట్టు నాకు ఆదర్శం!
తన మూలంగా లోకం చీకటి
అవకూడదు అని రోజంతా వెలుగునిచ్చే
సూర్యుడు నాకు ఆదర్శం!
తను ఎంత చిన్నదైనా తన వంతు
భూదాహాన్ని తీర్చే చినుకు నాకు
ఆదర్శం!
చుట్టూ చీకటే ఉన్నా చల్లని వెన్నెల
పంచే చంద్రుడు నాకు ఆదర్శం.!
ఒక్క సారి అన్నం పెడితే జన్మంతా
విశ్వాసంగా ఉండే శునకం నాకు
ఆదర్శం!
జీవించేది కొంత కాలమైనా
అనుక్షణం ఆనందంగా ఉండే
సీతాకోకచిలుక నాకు ఆదర్శం!
ప్రతి దానిలో మంచిని మాత్రమే
గ్రహించాలని చెప్పు పాలనీటి మిశ్రమం
లో పాలను మాత్రమే తాగే హంస నాకు
ఆదర్శం!
ధర్మం తప్పక నడుచుకుంటే మనం
ఈ లోకానికి ఆదర్శం!

చంద్రబాబు, పవన్ లపై మరోసారి కొడాలి నాని విమర్శలు

చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని మరోసారి విమర్శలు గుప్పించారు. తప్పు చేశారు కాబట్టే చంద్రబాబు జైలుకు వెళ్లారని ఆయన అన్నారు. చంద్రబాబు కోటలో ఉన్నా ఒకటే, పేటలో ఉన్నా ఒకటేనని ఎద్దేవా చేశారు. వైసీపీని రూపాయి పావలా అన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ వైసీపీకి 125 వస్తాయని పవన్ చెప్పారని అన్నారు. పావలా కల్యాణ్ కు 25, రూపాయి పావలా అన్న వైసీపీకి 125 వస్తాయని చెప్పారు. పవన్ మనసులో మాట ఇదే అనుకుంటూనని ఎద్దేవా చేశారు. కరిచే కుక్క, మొరగదని, మొరిగే కుక్క, కరవదని అన్నారు.

శనివారం 07-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : బ. అష్టమి ఉ. 09.55
నక్షత్రం : పునర్వసు రా. 02.19
వర్జ్యం : ప. 01.27 ల 03.08

పెందుర్తిలో భారీగా గంజాయి పట్టివేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేపగుంటలో ఒక ఇంట్లో గుట్టుగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. 200 కేజీల గంజాయి బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భార్య భర్తలను పెందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం అల్లూరి జిల్లా, ముంచింగి పుట్టు నుంచి సరఫరా అవుతోందని మీడియా సమావేశంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి. ఆనందరెడ్డి వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్టు, వారి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు.

ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో ట్రాఫిక్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు మీడియాతో డి.సి.పి. తెలిపారు. సి.పి.ఉత్తర్వులతో ప్రతిరోజు నగరంలో కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నారు. ఉదయం 7 నుంచి 10 గంటలు, సాయంత్రం 5 నుంచి పది గంటలవరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ట్రాఫిక్ పోలీసులతో పాటు అన్ని డిపార్ట్మెంట్ పోలీసులు తనిఖీలు చేపడతారన్నారు. వాహనచోదకులు శిరస్త్రాణం తప్పనిసరి అని హెచ్చరిక జారీ చేసారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వ్యక్తులపై కేసులు పెడతామని, హెల్మెట్ సీట్ చేస్తామని డి.సి.పి.ఆనంద రెడ్డి ప్రకటించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఢిల్లీలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనేపై సదస్సు: సీఎం జగన్

చురుకైన చర్యల కారణంగా మావోయిస్టు, తీవ్రవాదబలం 2019 నుంచి 2023 నాటికి 150 నుంచి 50కి తగ్గింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన సరిహద్దులను ఒడిశా, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్‌లతో పంచుకుంటుంది. పొరుగు రాష్ట్రాలతో పటిష్టమైన సమన్వయం ఉంది. నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ టాస్క్‌ఫోర్స్‌లు ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. వామపక్ష తీవ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడానికి మాకున్న సమాచారాలను ఈ ఉమ్మడి టాస్క్‌ఫోర్స్ ద్వారా పరస్పరం పంచుకుంటూ సమిష్టిగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నాం.

స్థిరమైన అభివృద్ధి మరియు సామాజిక, ఆర్థిక పురోగతి మాత్రమే తీవ్రవాదాన్ని ఎదుర్కొవడానికి కీలక పరిష్కారాలు అని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. పేదరికం, అవిద్య, అందుబాటులో లేని వైద్యం మరియు సమాజాన్ని పీడిస్తున్న పరిమితమైన ఉపాధి అవకాశాలే తీవ్రవాదానికి అత్యంత అనుకూల అంశాలు. సమర్థవంతమైన విధానాలను రూపొందించి, వాటిని అమలు చేయడం ద్వారా మాత్రమే దీన్ని రూపుమాపగలం.

ఆపరేషన్ పరివర్తనలో భాగంగా 2020-21 నుంచి ఆంధ్రప్రదేశ్ పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశారు. 224 కేసులు నమోదు చేసి, 141 మంది నిందితులను అరెస్టు చేశారు. దాదాపు 3.24 లక్షల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని తగులబెట్టారు. నిరంతరాయంగా చేస్తున్న ఈ ఆపరేషన్ వల్ల 2022లో గంజాయి సాగు 1500 ఎకరాలకు తగ్గిందని, ప్రస్తుత సంవత్సరం అంటే 2023లో అది కేవలం 45 ఎకరాలకు మాత్రమే పరిమితమైందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

గంజాయి సాగు చేసే గిరిజనుల ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం, పోలీసులు గంజాయి సాగు చేపడుతున్న గిరిజనులతో సంప్రదించి వారికి ప్రత్యామ్నాయ పంటలైన కాఫీ, నిమ్మ, జీడి మామిడి, నారింజ, కొబ్బరి, చింతపండు, సిల్వర్ ఓక్‌తో పాటు రాజ్మా, కందిపప్పు, వేనుశెనగ వంటి పంటలసాగును ప్రోత్సహిస్తూ వారికి జీవనోపాధి కల్పిస్తోంది. తద్వారా వారిని గంజాయి సాగు నుంచి మరల్చే ప్రయత్నం చేస్తోంది.

ఆరోఎఫ్ఆర్ అటవీ ప్రాంతంలో అర్హులైన 1.54 లక్షల మంది గిరిజన రైతులకు 3.22 లక్షల ఎకరాల మేరకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు జారీచేశాం. వారి భూములను సాగు చేసుకునేందుకు మద్దతుగా, పెట్టుబడి ఖర్చు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతు భరోసాగా రూ.13,500 ఆర్థిక సహాయం అందజేస్తోంది.

మావో ప్రభావిత ప్రాంతాల్లో రహదారులతో అనుసంధానం అన్నది అత్యంత కీలకమైన అంశం. ఈ నేపథ్యంలో మేము వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజమ్ ఎన్హాన్స్డ్ ఏరియాస్ స్కీం కింద ఇప్పటికే 1087 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసాం.

ప్రభుత్వ సంకల్పం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా, పారదర్శకంగా త్వరితగతిన అందజేయడం కోసం మేము 897 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశాం. ఒక్కో సచివాలయంలో 10 మంది ఉద్యోగులతో పాటు ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ కూడా ఉన్నారు. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. ఇందులో భాగంగా మొబైల్ కనెక్టివిటీ పెంచడం కోసం 944 కమ్యూనికేషన్ టవర్‌లను ఏర్పాటు చేశాం.

వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడంలో విద్య ప్రధానమైనది. భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్‌లో 28 ఏకలవ్య పాఠశాలలను మంజూరు చేసింది. వాటిలో 24 పాఠశాలలు వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లోనే ఉన్నాయి. వీటి ద్వారా మా గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందుతోంది. దీనితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం 1953 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 81 గురుకుల పాఠశాలలు, 378 ఆశ్రమ పాఠశాలలతో పాటు 179 ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను నిర్వహిస్తోంది.

వీటిని మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాల కల్పిస్తూ డిజిటలైజేషన్ పరంగా తరగతిగదులన్నింటినీ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. మరోవైపు పిల్లలను బడికి పంపేలా తల్లులను ప్రోత్సహించేందుకు, వారికి ఆర్థిక సహాయం అందించేందుకు అమ్మఒడి కార్యక్రమం ద్వారా సంవత్సరానికి రూ.15,000 అందిస్తున్నాం.

మరోవైపు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సంపలను బలోపేతం చేయడానికి, మా ప్రభుత్వం కొత్తగా 879 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసింది. దీంతో పాటు అత్యవసర ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు గిరిజన ప్రాంతాల్లో 75-108 అంబులెన్స్‌లు పనిచేస్తున్నాయి. 89 మొబైల్ మెడికల్ యూనిట్లు(104) ద్వారా గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను కూడా ప్రవేశపెట్టాం.

సికిల్ సెల్ అనీమియా, తలసీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆరోగ్య పింఛను కింద నెలకు రూ.10వేలు అందజేస్తున్నాం. వృద్ధాప్య పింఛను కింద గిరిజన ప్రాంతాల్లో 50 ఏళ్లనుంచే నెలకు రూ.2750 ఇస్తున్నాం.

మేము ఇన్ని కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ గిరిజన ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలను పెంచాల్సిన ప్రాముఖ్యత ఎంతైనా ఉంది. దీని కోసం ఈ మావో ప్రభావిత జిల్లాల్లో కనీసం 15 కొత్త బ్యాంకు శాఖలు మంజూరు కావాల్సి ఉంది.

గతంలో సదరన్ జోనల్ కౌన్సిల్‌లో సిఫార్సు మేరకు వైజాగ్‌లో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమిని సైతం కేటాయించి దీనికి సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిందన్న విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. దీనిని వీలైనంత త్వరగా మంజూరు చేయగలరు.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి, శాంతిని సాధించడం, వామపక్ష తీవ్రవాద కార్యకలాపాలు విస్తరించకుండా నిరోధించడం కోసం కేంద్ర, రాష్ట్రాల నడుమ నిరంతరం పరస్పర సహాయ సహకారాలు అవసరం.

ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం అయినప్పటికీ వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలకు అక్కడ పోలీసు బలగాల ఆధునికరణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆర్థిక మరియు వ్యూహాత్మక మద్దతును కేంద్రం అందించడం అన్నది చాలా కీలకం.

హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ధృఢమైన మార్గదర్శకత్వం, మద్దతుతో మేము మా రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద సమస్యను విజయవంతంగా రూపుమాపుతామని, మా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తామని నేను విశ్వసిస్తున్నాను.

విమానాశ్రయం పునరుద్ధరణ పనులపై రాజ్‌నాథ్‌తో జవిఎల్ భేటీ

పునరుద్ధరణ పనుల వ్యవధిని బాగా తగ్గించవచ్చని హైదరాబాద్, పూణే విమానాశ్రయాల్లో ఆధునిక పద్ధతులు, సాంకేతికతతో నెలరోజుల వ్యవధిలో పునరుద్ధరణ పనులు పూర్తి చేశారని జీవిఎల్ తెలిపారు.

పూణే విమానాశ్రయంలో రన్‌వే యొక్క కొంత భాగాన్ని రికార్డు సమయంలో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ 14 రోజులలో పూర్తి చేసిందనీ, అంతకుముందు ఇదే పనికి 35 రోజులు పట్టేదనీ తద్వారా విమానశ్రయ కార్యకలాపాలను త్వరగా ప్రారంభించడంలో పై విధానం సహాయపడిందనీ ఎంపీ జీవిఎల్ రక్షణ మంత్రికి సమర్పించిన లేఖలో తెలియచేశారు.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రీసర్‌ఫేసింగ్ పనులను త్వరగా పూర్తి చేయమని అవసరం గురించి ఎంపీ జీవిఎల్ ప్రస్తావిస్తూ, "రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్, గెయిల్ హైదరాబాద్ రన్ వే యొక్క మొదటి దశను సాధారణంగా పట్టే మూడు నెలలతో పోలిస్తే కేవలం 15 రోజులలో పూర్తి చేసిందనీ, కొత్త ఎయిర్‌పోర్ట్ గ్రేడ్ స్టీల్ గార్డ్ (AGSG) టెక్నాలజిని ఉపయోగించడం వలన రన్‌వేకి ప్రత్యేక రక్షణ విధానాన్ని వర్తింపజేయడం వలన, ఇప్పటికే ఉన్న తారు పేవ్‌మెంట్ ఉపరితలాలను సంరక్షించడానికి మరియు పాడిగించడానికి ఉపయోగపడుతుందని జీవిఎల్ వ్యాఖ్యానించారు.

ఇంకా జీవిఎల్ మాట్లాడుతూ విశాఖ విమానాల రాకపోకల షెడ్యూల్ యొక్క కనీస అంతరాయాన్ని తగ్గించడానికి, రీసర్‌ఫేసింగ్ పనుల కోసం ఎయిర్‌పోర్ట్ రన్‌వే మూసివేసే సమయాన్ని రాత్రి 11 నుండి ఉదయం 6 గంటల వరకు మాత్రమే కుదించాలని రక్షణ మంత్రి మరియు రక్షణ కార్యదర్శిని ప్రత్యేకంగా అభ్యర్థించారు.

సమావేశానంతరం ఎంపీ జీవిఎల్ నరసింహారావు మాట్లాడుతూ, రక్షణ మంత్రి, రక్షణ శాఖ కార్యదర్శి ఇద్దరూ సానుకూలంగా స్పందించారని, విశాఖ ఎయిర్‌పోర్టులో రీసర్‌ఫేసింగ్ పనులు త్వరగా పూర్తయ్యే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఇంకా జీవిఎల్ మాట్లాడుతూ తన యొక్క అభ్యర్థన వల్ల సానుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నానని, విశాఖ, ఉత్తరాంధ్ర ప్రయాణీకులు, మరియు వ్యాపారులకు యొక్క అసౌకర్యం తగ్గించుకుని తాను ఈ విషయం పై మరింత కృషి చేస్తానని తెలియచేశారు.

చంద్రయాన్ విజయం దేశానికే గర్వకారణం

పరిశోధన లపైనే దేశ భవిష్యత్: రమేష్ బాబు ఎస్డిఎస్సి, షార్, ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ జి రమేష్ బాబు మాట్లాడుతూ, దేశ భవిష్యత్ అంతరిక్ష పరిశోధన లపై ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలన్నారు.

అంతరిక్ష పరిశోధన ఉపయోగాలు తెలిపే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందన్నారు.

రఘు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ, షార్, ఇస్రో ఉత్తరాంధ్ర యువతకు ఉపయుక్తంగా ఈ కార్యక్రమ నిర్వహణ జరుగుతుందన్నారు. అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఫలవంతమైన ప్రధాన కార్యదర్శి పర్యటన

ముఖ్యమైన రహదారులు పూర్తి చేయటం జరిగిందని, ముంచింగిపుట్టు, చిన్తపాలి, వై. రామవరం లాంటి మండలాలలో మారు మూల ప్రాంతాలతో బాటు ముఖ్యమైన సీలేరు రహదారి ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా లివిజెన్సి పై ప్రత్యేక దృష్టి కనవరిచి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసిన ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు ప్రాధాన్యత, ప్రాదాన్యతేతర నిర్మాణ పనులను నిధులు లేవన్న సాకుతో ఆపివేయవద్దని విజ్ఞప్తి చేస్తూ,బిల్లులను ఎప్పటికప్పుడు త్వరితగతిన చెల్లించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

డిజిలాకర్‌లో ఇంటర్ మెమో - బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్

తీసుకొచ్చింది. వాస్తవంగా ఇంటర్మీడియట్ రెండేళ్లు పూర్తి చేసుకున్నవారు ఏదైనా సబ్జెక్టుల్లో ఫెయిల్ అయితే ఆయా సబ్జెక్ట్ లను తిరిగి సప్లిమెంటరీ విధానంలో రాసుకుని పాస్ కావల్సి ఉంటుంది. అలాంటి వారి సర్టిఫికెట్లపై సప్లిమెంటరీ లేదా జూన్-జూలైలో పాస్ అయినట్లు సర్టిఫికెట్లు ఇస్తారు.

ఈ విధానంలో మార్పులు తీసుకొచ్చింది సర్కార్. ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు తిరిగి కొత్తగా అడ్మిషన్ తీసుకుని అన్ని పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించింది. అంతేకాదు ఆయా విద్యార్థులు కాలేజీకి వెళ్లి చదువుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తుంది. ఈ విద్యార్థులు తిరిగి పరీక్షలు రాసినప్పుడు ఎప్పుడు ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగణనలోకి తీసుకుని సర్టిఫికెట్లు జారీ చేయనుంది. అంతేకాదు రెగ్యులర్ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వర్తిస్తున్న అన్ని పథకాల మాదిరిగానే జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద పథకాలు కూడా వర్తిస్తాయని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

జగన్ ముఖ్యమంత్రి కావల్సిందే - అమర్నాథ్

మండల ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు కచ్చితంగా పాల్గొనాలని అమర్నాథ్ చెప్పారు. ప్రతి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా ప్రాంతాలలో వివిధ పథకాల కింద లబ్ధి చేకూరిన వివరాలను పొందుపరుస్తూ డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ఆ గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ పతాకాన్ని ఏర్పాటు చేసి, దానిని ఆవిష్కరించాలని చెప్పారు. అలాగే ప్రతి వైసిపి కార్యకర్త ఇంట మీద పార్టీ జెండా ఎగిరేయాలని చెప్పారు. ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు గ్రామంలో ప్రముఖ నాయకులను, గ్రామ పెద్దలను పిలిచి, చంద్రబాబు పాలనకు జగన్మోహన్ రెడ్డి పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించాలని, అలాగే వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలని మంత్రి అమర్నాథ్ సూచించారు. ఆ రాత్రికి పార్టీ ముఖ్య నాయకులందరూ అదే గ్రామంలో బస చేసి, మర్నాడు అదే గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేయాలని, జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి వచ్చే ప్రయోజనాల గురించి వివరించాలని మంత్రి అమర్నాథ్ సూచించారు. గతంలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఏ విధంగా మెచ్చారో, ఈ కార్యక్రమాన్ని కూడా అంతకుమించి దిగ్విజయం చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

విద్య వ్యక్తి అభివృద్ధికి ప్రధాన కారకంగా నిలుస్తుంది

కారణం విద్య అని తాను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని చెప్పారు.

బాలయ్య కుటుంబ సభ్యుడు రాజన్న బాలయ్య మాట్లాడుతూ భారతదేశంలో తమకున్న అనుబంధం మారిషస్‌లోని తెలుగు ప్రజల జీవనం, వారి అభివృద్ధి తదితర అంశాలను వివరించారు. పుస్తక సహ రచయిత ప్రదీప్ సేన్ మాట్లాడుతూ మారిషస్లో తెలుగు ప్రజల అధికంగా ఉన్నారని పుస్తక రచనలో తన భూమికను, సమాచారాన్ని సేకరించిన విధానం తదితర అంశాలను వివరించారు.

ఏయూ జర్నలిజం విభాగ ఆచార్యులు డివిఆర్ మూర్తి మాట్లాడుతూ 1865లో విదేశాలకు వెళ్లిన దాలయ్య ఎంతో ధైర్యంతో ముందడుగు వేశారని చెప్పారు. ఆయన వేసిన తొలి అడుగు ఒక సాహసోపేతమైన నిర్ణయం నేడు వారి కుటుంబ సభ్యుల ఉన్నతికి మార్గం చందన్నారు. ఏ యూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఈ ఎన్ ధనుంజయరావు మాట్లాడుతూ మారిషస్ చెందిన విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఏయుతో సంయుక్తంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రవాస భారతీయులు దాలయ్య కుటుంబ సభ్యులు ఏయువిసి ఆచార్య పివిజెడి ప్రసాదరెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దేవ దాలయ్య, రాజన్న బాలయ్య మాట్లాడుతూ ఏయూలో నెలకొల్పిన స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ వినూత్నంగా సేవలు అందిస్తూ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్న విధానాన్ని ప్రశంసించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో తాము కలసి పనిచేస్తామని ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ స్టార్ట్ అప్ రంగంలో కలిసి పని చేసే దిశగా ముందుకు రావాలని సూచించారు. మారిషస్ యువత, భారతీయ యువతతో కలసి పనిచేస్తూ సమాజ అవసరాలకు అనుగుణంగా సమస్యలకు పరిష్కారాలు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, ఏ యూ ఆ-హబ్ సీఈవో రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 07-10-2023

మానవ సంబంధాలు

మానవ సంబంధాల్లో అనివార్యమైన ఒక క్లిష్టత ఉంది. మనం అందరితో ఒకేవిధంగా ఉండలేం. కొందరితో సన్నిహితంగా, ఆత్మీయంగా ఉంటాం. మరికొందరితో ముక్తసరిగా ఉంటాం. ఇంకొందరితో సాధారణంగా వ్యవహరిస్తాం. మన పట్ల అవతలి వారి ప్రవర్తన అలాగే ఉంటుంది.

ఇలా ఉండటానికి కారణం మన ప్రవర్తన లోపమా, ఇతరుల వ్యవహారశైలి మనమీద చూపే ప్రభావమా?

జాగ్రత్తగా పరిశీలిస్తే ఇవి రెండూ నిజమనిపిస్తాయి. ఆదరణ-అనాదరణ, ప్రేమ-ద్వేషం, ఇష్టం-అయిష్టం, దయ-కాఠిన్యం వంటి ద్వంద్వాలు... మనల్ని అంత తేలిగ్గా వదిలిపెట్టవు. ఆయా సందర్భాలను బట్టి మనకు తెలియకుండానే అలా ప్రవర్తిస్తాం.

తద్వారా మనం కొందరికి ఇష్టులం, మరికొందరికి అయిష్టులుగా ఉండిపోతాం. సర్వజనప్రియత్వం గురించి మనం ఎప్పుడూ ఆలోచించం. ఎందుకంటే అది సాధించాలంటే మనం చాలా త్యాగం చెయ్యాలి - ధనత్యాగం కాదు, మనో కాలుష్యాల త్యాగం.

మనలో మనోకాలుష్యాలు ఉన్నాయని మనం ఎప్పుడూ అనుకోం. మనమీద మనకంత భరోసా. మనం ఎప్పుడూ ఎదుటివారి దోషాలమీదనే దృష్టిపెడతాం. వాటిని వేలెత్తి చూపిస్తుంటాం. ఈ దోషారోపణ పద్ధతి కూడా అంపశయ్యమీద ఆశీనుల్ని చేసినట్లు ఉండటంవల్ల మనకు తక్షణ శత్రువులు సిద్ధమైపోతారు. ఒకసారంటూ శత్రుభావం ఏర్పడ్డాక, అంత తేలిగ్గా అది తొలగిపోదు. పైకి తెలియనివ్వకపోయినా, నివురుగప్పిన నిప్పులా లోలోపల రగులుతూ ఉంటుంది. ఇది మానవ సంబంధాలను భగ్నం చేస్తుంది.

దోషాలను ఎత్తిచూపటం దోషం కాదు. కానీ, అందుకు మనం అనుసరించే విధానంలోనే తేడా ఉంటుంది. కరుగ్గా, కటువుగా, కుండ బద్దలుకొట్టినట్టు చెప్పాల్సిన అవసరం లేదు కదా? చేదుమందుపై చక్కెరపూత వేసి రోగిచేత మింగిస్తారు. అలాంటి పద్ధతే మనం అనుసరిస్తే ఎన్నో అపార్థాలు ఉండవు. గీతాచార్యుడు ఈ అంశాన్నే- ఏది చెప్పినా సౌమ్యంగా ప్రియంగా చెప్పాలన్నాడు. మృదువుగాను, అవసరమైన హెచ్చరికతోను చెప్పవచ్చు. అక్రూరుడి దౌత్యసంభాషణ ఇందుకు ఉదాహరణ. శ్రీకృష్ణుడి వ్యవహారశైలి ఎప్పుడూ లోక్యంగానే ఉండేది. బుసలు కొట్టే బలరాముణ్ని పలు సందర్భాల్లో శాంతపరచటం, ఆపై తానే ఎంతో చాకచక్యంగా, సమర్థంగా కార్యాన్ని చక్కబెట్టడం, లోకానికి సందేశమే కాదు, ఆదర్శం కూడా. అందుకే శ్రీకృష్ణుడు సర్వజనప్రియుడయ్యాడు. అత్యల్పమైన జీవితకాలంలో కోపతాపాలకు, అసూయా ద్వేషాలకు అతీతంగా ఉండటానికి శతవిధాల ప్రయత్నించాలి. ఇవన్నీ మనసులోని ముళ్లు. వీటిని ఎంత త్వరగా తొలగిస్తే అంత సౌఖ్యం.

సౌఖ్యం అంటే సిరిసంపదలతో వచ్చేది కాదు.

అందరూ మనల్ని అభిమానిస్తూ, గౌరవిస్తూ, ప్రశంసిస్తూ ఉంటే- మనకెంత సంతోషంగా ఉంటుంది! అలాంటి సంతోషానికి మనం అర్హత పొందాలంటే మనం ఇతరుల్లోని మంచిని గుర్తించి ప్రశంసించటం, అభినందించటం, ప్రోత్సహించ డానికి అలవాటు పడాలి.

ఇతరుల్ని మెచ్చుకుంటే మన గొప్పదనం తగ్గిపోతుందనే భావం ఉన్నంతకాలం మనం ఎప్పటికీ సర్వజనప్రియులం కాలేం.

స్వార్థం, స్వలాభంకోసం ఎదుటివారిని అతిగా పొగడటం మన వ్యక్తిత్వానికి చేటు కలిగిస్తుంది. హుందాగా, మృదువుగా, ఆత్మీయంగా, నిజాయతీగా, స్వచ్ఛమైన మనసుతో స్పందించడం సాధన చెయ్యాలి. అది మన సహజ ప్రవర్తనగా స్థిరపడాలి, సర్వజనప్రియత్వానికి ఇంతకన్నా గొప్ప విధానం మరొకటి లేదు. సర్వజనప్రియులపట్ల అంతర్యామీ అతి ప్రసన్నంగా ఉంటాడన్నది ఎన్నో పౌరాణిక గాథలు, ఉదంతాలు తెలియజెబుతున్న యథార్థం.

హుకుంపేట 'స్పందనకు' విశేష స్పందన

పాడేరు/హుకుంపేట, (విశాఖ సమాచారమ్): శుక్రవారం హుకుంపేట మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం 'స్పందన' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్‌కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 334 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారితో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందులో అధిక శాతం రెవిన్యూ భూ సమస్యలు, పంచాయతి రాజ్ రహదారులు, పింఛన్లు, ఉపాధి కల్పన, పోడు పట్టాల కోసం దరఖాస్తులు వచ్చాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉంటుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పచ్చిసందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విన్నపాలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

హుకుంపేట స్పందనలో అందిన కొన్ని ముఖ్య సమస్యలు :

హుకుంపేట మండలం సూకూరు పంచాయతి, బిరిషింగి గ్రామానికి చెందిన వంతల పొట్టమ్మ తన కుమారుడు అయిన వంతల బుజ్జబాబు (25 సంవత్సరములు) శారీరకంగా, మానసికంగా వికలాంగుడైనందున, తన కుమారుడికి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయుటకు అర్జీ సమర్పించారు.

రంగశిల పంచాయతి, ఒంటిపాక గ్రామానికి చెందిన గంజాయి బాలరాజు ప్రమాదవశాత్తు రెండు కాళ్ళు పోగొట్టుకున్నాడు. అతను డిగ్రీ మరియు ఐటిఐ చేశాడు. కావున ఆయనకు ఉపాధి కల్పించాలని అర్జీ సమర్పించినారు.

సత్యనారాయణ స్వామి స్వయం సహాయక సభ్యురాలు కె. లక్ష్మి గత 11 నెలలుగా గర్భిణీ స్త్రీలకు అందించే భోజనం కాంట్రాక్ట్ బిల్లు సుమారు రూ.95,220/- రాలేదని, ఐటిడిఎ ద్వారా ఇప్పించాల్సినదిగా విజ్ఞప్తి చేశారు.

హుకుంపేట మండల సర్పంచ్ సమిత వెంకట పూర్ణిమ తన మండల కేంద్రంలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, ఆరోగ్య కార్యకర్త లేనందున ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదు చేశారు.

ముంచింగిపుట్ మండలం, జోలాపుట్ పంచాయతి, కులబెరు గ్రామం కొర్ర ఉప్పమ్మ తన కుమారుడికి పుట్టిన నాటినుండి కాళ్లు, చేతులు పనియ్యటం లేదని, మాటలు కూడా రావని పడుకోబెట్టి ఆహారం పెడుతున్నామని, వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసినదిగా అర్జీ ఇచ్చారు.

చింతపల్లి మండలం, తాజంగి గ్రామంనకు చెందిన గుండ్ల మంగ తన కుమారుడైన గుండ్ల పండు (16 సంవత్సరాలు) వికలాంగుడు, మూగ మరియు నడవలేని స్థితిలో ఉన్నందున తన కుమారుడికి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసినదిగా అర్జీ సమర్పించారు.

ముంచింగిపుట్ మండలం, పననపుట్టు పంచాయతి, టిక్రపడ గ్రామమునకు చెందిన పి. సునీత పననపుట్టు GTWA స్కూలులో అటెండర్ పోస్టుకు నియామకం కోరుతూ అర్జీ సమర్పించినారు.

బాకూరు గ్రామానికి చెందిన బాకూరు రామరాజు తన ఫిర్యాదు మేరకు తహసిల్దార్ పోడు భూములు సర్వే మూడు సంవత్సరాల క్రితం చేసినప్పటికీ ఇంతవరకూ తనకు పోడు పట్టా ఇవ్వనందున పట్టా ఇప్పించాలని ఫిర్యాదు చేశారు.

తీగలవలస పరిధిలో పదివేల జనాభా ఉన్నందున కామయ్యపేట గ్రామ పరిధిలో మినీ అనుపత్రి మంజూరు చేయాలని తీగలవలస పంచాయతి ప్రజలు వినతి పత్రం సమర్పించినారు.

గూడ పంచాయతి, ఎల్లంగిపుట్టు గ్రామంలో 20 ఎకరాల భూమిని ఉచ్చేటి సోములు అనే టీచర్ ఎవరినీ వెళ్ళనీయకుండా కంచే వేశారు. తహసిల్దార్ మండలించగా కంచె తీసి వేశాడు. కాని ఎవరినీ వెళ్లనీయడం లేదని ఆ గ్రామ ప్రజలు ఫిర్యాదు సమర్పించారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, తహసిల్దార్, ఎంపిడిఓ జిల్లా స్థాయి అధికారులు, హుకుంపేట మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి - కోన లక్ష్మణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయితీలలో పనిచేస్తున్న క్లాప్ మిత్ర డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 8న విజయవాడ గొల్లపూడిలోని జోయ్ భట్ల సత్యనారాయణ భవన్‌లో జరిగే క్లాప్ డ్రైవర్ల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ ఒక్క ప్రకటనలో కోరారు

మున్సిపల్ డ్రైవర్లతో సమానంగా రూ.18,500/- ఇస్తామని సాంఘిక భద్రతైన ఈ ఎస్ ఐ, పి.ఎఫ్ లు నెలనెలా చెల్లిస్తామని నమ్మబలికి డ్రైవర్ల చే సొమ్ములు కట్టించుకున్న 6 ఏజెన్సీలు గత రెండు సంవత్సరాలుగా ఏ ఒక్కరికీ చట్టబద్ధంగా చెల్లించాల్సిన వేతనం చెల్లించలేదు. వారు చెప్పిన విధంగా 18,500 చెల్లించకుండా ఏజెన్సీలు వారి ఇష్టానుసారంగా వేతనాలు నాలుగు నెలలకో, 5నెలలకో చెల్లిస్తూ క్లాప్ డ్రైవర్ల శ్రమను కొల్లగొడుతున్నారు. వాహనాలు రిపేర్లు వచ్చినా స్థానికంగా ఎజెన్సీ వారు లేకపోవడంతో మరమ్మత్తులను డ్రైవర్లే సొంత ఖర్చుతో చేయించుకొనే పరిస్థితి నెలకొని ఉంది. ఏజెన్సీ వారు తమకు వేతనాలను సకాలంలో చెల్లించాలని జిల్లా కలెక్టరుకు, మున్సిపల్ కమీషనర్లకు ఫిర్యాదు చేశారని కక్షపూరితంగా కార్మికులతో ఆయా ఏజెన్సీలు సెటిల్మెంట్ పేరుతో ఇంటికి సాగనంపుతున్నారు. ఇతర కార్మికులను బెదిరించి భయపెడుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉన్నది. ఈ దశలో క్లాప్ డ్రైవర్లకు చెల్లించాల్సిన ఈ ఎస్ ఐ, పి ఎఫ్, పండుగ, జాతీయ సెలవు దినాలు లేకుండా పని చేయించు కుంటున్నారన్నారు. రెండేళ్ళు గడిచినా కనీస వేతనాలు, సాంఘిక భద్రత అందివ్వని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకుంటుంటే స్థానిక అధికార పార్టీ నాయకులచే భయపెట్టి పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి అన్నారు.

పేదలకు రోగం లేని శరీరాన్ని.. చింతలు లేని జీవనాన్ని అందివ్వడమే ప్రభుత్వ ధ్యేయం.. డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఇతర వైద్య శిబిరాల కంటే ఎంతో ప్రత్యేకమైనవని, ఈ శిబిరాల్లో నిర్వహించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారంతో ప్రతి వ్యక్తికీ ఒక హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ ప్రొఫైల్ ఆయా వ్యక్తులకు భవిష్యత్తులో ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు నిర్వహించే వైద్య చికిత్సల సందర్భంగా ఇది ఎంతో కీలకంగా వుంటుందన్నారు. శిబిరాల్లో అందజేసే హెల్త్ ప్రొఫైల్‌ను ప్రతిఒక్కరూ భద్రపరచి జాగ్రత్తగా వుంచుకోవాలని సూచించారు. దేవరాపల్లి మం, పెదనందిపల్లి, చీడికాడ మం, శిరిజం. మాడుగుల మం, పీరవల్లి అగ్రహారం గ్రామలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పలు స్థాళ్లను సందర్శించి, వైద్యులతో మాట్లాడి ఆయా శిబిరాల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని కోట్ల ప్రజలు ఆరోగ్యంగా వుండాలని, వారి ఆరోగ్య అవసరాలు తీర్చి , ఆనందమైన జీవనం అందించడమే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమం గతంలో ఎన్నడూ జరగలేదని మంత్రి చెప్పారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వాటిని నెరవేర్చడమే ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ శిబిరాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పరిష్కరించి నయం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరాల్లో పరిష్కరించలేని ఆరోగ్య సమస్యలను పైస్థాయి ఆసుపత్రులకు సిఫారసు చేసి అక్కడ నయం చేసే బాధ్యత తీసుకుంటారని చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు, మండల అధికారులు.

మాకవరపాలెంలో "జగనన్నకు చెబుదాం"

అనకాపల్లి/మాకవరపాలెం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వచ్చిన అభ్యర్థనలు, సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని పరిష్కారం కాని వాటికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం శుక్రవారం మాకవరపాలెం మండల కేంద్రంలో నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వారి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి 316 వినతులు ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూతగాదాలు భూమి పట్టాలు ఇవ్వాలని ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని,తాగునీరు, సాగునీరు, దగ్గరలో వైద్య, నదుపాయాలు కావాలని విన్నవించు కున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, డిఆర్ డిఏ పిడి లక్ష్మీపతి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలనే ప్రధాన ధ్యేయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. మండలంలో ఏటికొప్పాక 2 లో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు లేని కారణంగా పేద ప్రజలెవ్వరూ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారన్నారు.ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే రూ.8 వేలు ఖర్చయ్యే వైద్య పరీక్షలు, ఇతర చికిత్సలు ఇప్పుడు ఉచితంగా చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని బృహత్తర కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ శ్రీకారం చుట్టారన్నారు.మోకాళ్లనొప్పులు,గుండె సమస్యలు, కిడ్నీ చికిత్సలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

చికిత్సలో భాగంగా రోగులకు నాణ్యమైన కంపెనీ మందులను ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, తాశీల్దార్ ఎస్.రాణి అమ్మాజి, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఎంపీపీ బోడెపు గోవింద్, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొడ్డపు ఎర్రయ్య దొర, రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వెలుగు ఏపీఎం జి.ఎస్ రాణి, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, గంధం శివ,వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరంలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం లక్కవరం గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లకు రాష్ట్రానికి 'జగన్ ఎందుకు కావాలి' అనే అంశంపై శిక్షణా తరగతులు ప్రారంభించి, శిక్షణ తరగతులతో రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై మార్గదర్శనం కూడా చేశారు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారు

మీరు ఆరోగ్య స్పృహ ఉన్న వారా? మెరుగైన ఆరోగ్యం కోసం మీరు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకుంటున్నారా? మీరు ప్రధానంగా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? కాబట్టి సాధారణ మార్గంలో బరువు తగ్గడానికి మరియు అప్రయత్నంగా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి అంజీర్ నానబెట్టిన నీటిని త్రాగండి.

అవును, అంజీర్ నానబెట్టిన నీరు శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. మరియు ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి. అత్తి పండ్లు గోళాకారంలో ఉంటాయి మరియు చిన్న, క్రంచీ గింజలను కలిగి ఉంటాయి.

రూపానికి భిన్నంగా కనిపించే చిన్న అత్తి పండ్లలో మనం ఊహించని పోషకాలు చాలా ఉన్నాయి. అత్తి పండ్లను పచ్చిగా లేదా ఎండబెట్టి తినవచ్చు. కానీ ఉత్తమమైన అత్తి పండ్లను కొన్ని నెలలలో మాత్రమే దొరుకుతుంది. ఎండిన అత్తి పండ్లను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుతారు.

అలాంటి అంజీర పండ్లను యథాతథంగా తినకుండా, 2 అత్తి పండ్లను తీసుకుని నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా నానబెట్టి, మరునటి రోజు ఉదయం ఆ నీటితో అంజీర పండ్లను తింటే రెట్టింపు లాభాలు పొందవచ్చు. అంజీర నీరు తాగడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాం.

1. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది

అత్తి పండ్లలో పాటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అంజీర్ పండ్లతో కూడిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మెయింటెయిన్ అవుతాయి. అత్తి పండ్లలోని క్లోరోజెనిక్ యాసిడ్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు అంజీర్ నీటిని తాగినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

2. మలబద్ధకాన్ని నివారిస్తుంది

తీవ్రమైన మలబద్ధకంతో బాధపడేవారు దాని నుండి తక్షణ ఉపశమనం పొందాలంటే ఉదయం ఖాళీ కడుపుతో అంజీర్ నీటిని త్రాగాలి. ఎందుకంటే అత్తి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును నానబెట్టిన నీళ్లతో కలిపి సేవిస్తే మలబద్ధకం నుండి తక్షణ ఉపశమనం పొందుతారు మరియు మలబద్ధకం సమస్య ఉండదు.

3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది

అత్తి పండ్లను బరువు తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు కనుగొన్నాయి. బరువు తగ్గడానికి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోండి. అత్తి పండ్లలో ఈ పీచు పుష్కలంగా ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లలో నానబెట్టిన నీటిని తాగితే, త్వరలోనే శరీర బరువులో మంచి మార్పు కనిపిస్తుంది.

4. రక్తపోటును తగ్గిస్తుంది

అత్తి పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రక్తపోటును తగ్గిస్తాయి. కాబట్టి అధిక రక్తపోటుతో బాధపడేవారు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీటిని తాగితే రక్తపోటు అదుపులో ఉంటుంది.

5. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

అత్తి పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. రక్తపోటు అదుపులో ఉండే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి అంజీర్ పండ్లలో నానబెట్టిన నీటిని తాగడం వల్ల గుండె జబ్బులు తగ్గుతాయి.

6. పునరుత్పత్తి మార్గం యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

అంజీర్ పండ్లలో శరీర పనితీరుకు అవసరమైన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పునరుత్పత్తి మార్గం యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే జింక్, మాంగనీస్, మెగ్నీషియం మరియు ఐరన్ వంటి పోషకాలు కూడా ఇందులో ఎక్కువగా ఉంటాయి. కాబట్టి స్త్రీలు పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన సమస్యలను నివారించడానికి మరియు రుతుక్రమ సమస్యలను నివారించడానికి అంజీర్ నీటిని తాగడం చాలా మంచిది.

7. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

మీరు ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీటిని తాగితే, అది మలం ద్వారా శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను సమర్థవంతంగా బయటకు పంపుతుంది. శరీరం టాక్సిన్స్ లేకుండా ఉంటే, చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు చర్మం అందంగా మరియు సమస్యలు లేకుండా ఉంటుంది.

రవ్వ మరియు సేమియా త్వరగా పురుగు పట్టకుండా ఎక్కువ రోజులు నిల్వ చేయండిలా

రవ్వ మరియు సేమియా మన నిత్యవసర వస్తువుల్లో ఒకటి. ఇది భారతీయ వంటశాలలలో ఒక ప్రసిద్ధ పదార్థం. హల్వా, ఉప్మా, చిల్లా మరియు ఇడ్లీ మొదలైన అనేక రకాల వంటకాలను తయారు చేయడానికి దీన్ని వినియోగిస్తారు. ఇది దురుమ్ గోధుమ నుండి తయారు చేయబడిన మరియు మిల్లింగ్ చేసిన ముతక పిండి. దేవ్యాప్తంగా వంటలలో ఒక విలక్షణమైన ఆకృతి, రుచి కలిగి ఉంటుంది.

ఈ పదార్థం ఏదైనా వంటకంలో ఉపయోగించే ముందు ఎక్కువగా వేయిస్తుంటారు. దక్షిణ భారతదేశంలో 'రవ్వ' అని పిలువబడే రవ్వ, సేమియాలను వేయించి మరియు నిల్వ చేయడానికి ఉత్తమమైన మార్గాన్ని ఇక్కడ తెలియజేస్తున్నాము. కాని, నిల్వ చేయాడానికి ముందు తప్పనిసరిగా ఎందుకు వేయించాలో మొదట ఇక్కడ తెలుసుకోండి.

రవ్వ లేదా సేమియాను ఎందుకు వేగించాలి? సీజన్ ఏదైనా అయినా, రవ్వ లేదా సెమోలినా అనేది ఒక కంటైనర్‌లో ఉంచబడినా లేదా తప్పుడు మార్గంలో నిల్వ చేసినా ఆహార నాణ్యతకు అటంకం కలిగించే కొన్ని రకాల పురుగులు ఏర్పడవచ్చు. ఈ పరిస్థితిలో, రవ్వను వేగించడం, దానిని నిల్వ చేయడం చాలా అవసరం. ఈ విధంగా, నిల్వ చేసిన రవ్వలో పురుగులు లేదా ఇతర కీటకాలు ఏర్పడే అవకాశం చాలా తక్కువ.

వేయించిన రవ్వను ఎక్కడ నిల్వ చేయాలి? వేగించిన రవ్వను చల్లని మరియు పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి, రిఫ్రిజిరేటర్ కంటే మెరుగైన ప్రదేశం ఏమిటి! మీరు రవ్వను రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది చాలా కాలం పాటు తాజాగా ఉంటుంది. పురుగు పడదు. అలాగే వేయించిన రవ్వలో కొన్ని దాల్చిన చెక్క ముక్కలు వేస్తే రవ్వలో పురుగు పడదు.

రవ్వను వేగించడానికి సరైన మార్గం: రవ్వ వేయించడానికి, ఒక పాన్‌లో 2-3 చెంచాల నెయ్యి వేసి, కరిగిన తర్వాత అం రవ్వ వేసి, తక్కువ మంటపై ఎక్కువ సేపు కలియబెడుతూ రవ్వను వేగించాలి. ఇలా చేయడం వల్ల రవ్వ పాసుకు అంటుకోదు మరియు మాడిపోదు. రవ్వ వేగే వరకూ మీరు అక్కడే ఉండాలి. అటూ ఇటూ వెళ్ళారునుకోండి. రవ్వ మాడిపోతుంది. అందుకే రవ్వను తక్కువ మంటపై వేగించాలి, గరిటతో కలుపుతూ ఉండండి. వేయించిన తర్వాత, దానిని చల్లార్చి గాజు పాత్రలో నిల్వ చేయండి.

తాజా ఆకులను కంప్లైసర్‌లో ఉంచండి: వేయించిన రవ్వ పాత్రలో బిర్యాని ఆకులు, తులసి ఆకులు మరియు వేప ఆకులు వేసి నివ్వ ఉంచినట్లయితే, రవ్వ ఒక నెల పాటు తాజాగా ఉంటుంది.

వేగించిన రవ్వ తయారీకి వంటకాలు: ఇది వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి ఉపయోగించే బహుముఖ పదార్థం. అయితే, ఇక్కడ వేయించిన రవ్వతో తయారు చేయగల కొన్ని సులభమైన ఇంకా రుచికరమైన వంటకాలు ఉన్నాయి.

ఉప్మా: పచ్చి బఠానీలు, కాలీఫ్లవర్, గ్రీన్ బీన్స్, క్యారెట్లు, బంగాళదుంపలు మరియు మసాలా దినుసుల మిశ్రమం వంటి వివిధ రకాల కూరగాయలతో వేగించిన రవ్వను వండడం ద్వారా ఇది ఒక క్లాసిక్ సౌత్ ఇండియన్ డిష్ ఉప్మా రెడీ అవుతుంది. తరచుగా ఈ వంటకం జీడిపప్పుతో అలంకరించబడుతుంది, ఇది ఉప్మా యొక్క రుచిని పెంచుతుంది. ఇది హృదయపూర్వక మరియు రుచికరమైన వంటకం, దీనిని అల్పాహారంలో ఎక్కువగా తీసుకుంటారు

ఓట్మీల్: మనం గోధుమపిండిని ఎలా తయారుచేస్తామో అదే విధంగా ఈ వంటకాన్ని కూడా తయారుచేయవచ్చు. ఇది రవ్వకు కొద్దిగా పాలు లేదా నీటిని కలిపి వండడం ద్వారా ఓ రుచికరమైన మరియు పోషకమైన వంటకం. దీన్ని రుచికి అనుగుణంగా బెల్లం / చక్కెర లేదా తేనెతో జోడించవచ్చు. అదనపు రుచి కోసం కొన్ని పండ్లు మరియు గింజలతో ఆస్వాదించవచ్చు.

రవ్వ హల్వా: ఇది పండుగలు మరియు ప్రత్యేక సందర్భాలలో తయారు చేయబడిన ప్రసిద్ధ భారతీయ స్వీట్. ఈ హల్వా నవరాత్రి భోగ్‌లో భాగంగా ఉంటుంది మరియు నెయ్యి, పంచదార మరియు పాలతో వేయించిన రవ్వను వండుతారు. ఇది చాలా చిక్కగా లేదా చాలా పల్చగా లేని కావలసిన స్థిరత్వాన్ని పొందిన తర్వాత, హల్వా అనేక డ్రై ఫ్రూట్స్ మరియు ఎండుద్రాక్షలతో పాటు ఏలకులు మరియు కుంకుమపువ్వు వంటి సుగంధ ద్రవ్యాలతో కలుపుతారు.

ఇడ్లీ: దక్షిణ భారతదేశంలో, ఇడ్లీ సాంబార్ అనేది ఒక ప్రసిద్ధ వంటకం, ఇది రోజులో ఎప్పుడైనా ఆనందించవచ్చు. ఈ ఇడ్లీని తయారు చేయడానికి వారు పులియబెట్టిన బియ్యం పిండిని ఉపయోగిస్తారు. కానీ, రవ్వ ఇడ్లీలకు ప్రత్యేకమైన రుచిని జోడిస్తుంది కాబట్టి ఇది ఇడ్లీలను తయారు చేయడానికి కూడా ఒక ప్రసిద్ధ ఎంపిక. మీరు చేయాల్సిందల్లా వేయించిన రవ్వలో కొంచెం పెరుగు మరియు రుచికి ఉప్పు వేసి కొంచెం నీరు కలపండి మరియు కాసేపు పులియనివ్వండి. పులియబెట్టినప్పుడు, ఇంట్లో రుచికరమైన మరియు మెత్తటి ఇడ్లీలను తయారు చేయండి.

చీలా : చీలా అల్పాహారం తినడానికి ఒక రుచికరమైన మార్గం మరియు వేగించిన రవ్వతో సులభంగా తయారు చేయవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఇంట్లో తయారుచేసిన పెరుగు, మీకు ఇష్టమైన కూరగాయలు మరియు ఎర్ర కారం, పసుపు మరియు ఉప్పు వంటి కొన్ని మసాలా దినుసులతో కలపండి. పిండిని తయారు చేసి, పరిగ్గా ఉత్తమం వలె ఉడికించాలి. గ్రీన్ చట్నీ లేదా పెరుగు డిప్‌తో ఆనందించండి.

ముఖం తెల్లగా మారడానికి కొబ్బరి నూనె

అందంగా కనిపించాలని కోరుకోని వారుండరు. వయసులో ఉన్నవారైనా, వయసు పైబడిన వారైనా అందంగా ఉండాలని అనుకుంటారు. రకరకాల ప్రయత్నాలు కూడా చేస్తూంటారు. కొంత మంది మార్కెట్లో లభ్యమయ్యే అన్ని రకాల ప్రొడెక్ట్స్ ఉపయోగిస్తూంటా ఉంటారు. ఇంకొంత మంది బ్యూటీ పార్లర్ లకు క్యూ కడుతూ ఉంటారు. అయితే ఇంట్లోనే కొన్ని రకాల టిప్స్ ను పాటించడం వల్ల మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇప్పుడు చెప్పబోయే టిప్ ను యూజ్ చేయడం వల్ల ముఖంపై ఉండే నలుపు, మృత కణాలు, ట్యాన్ ను ఈజీగా తొలగించుకోవచ్చు. ఇది చేసుకోవడం కూడా చాలా సులభం. ఈ చిట్కా తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు ఏంటో.. ఎలా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

ఉపయోగించు విధానం: కేవలం ఈ మూడు పదార్థాలతోనే మనం ఫేస్ పై డెడ్ స్కిన్ సెల్స్ ను, ట్యాన్‌ని ఈజీగా తొలగించుకోవచ్చు. ముందుగా ఒక చిన్న గిన్నె తీసుకుని అందులోకి కొద్దిగా ఫేస్ వాష్ వేసుకోవాలి. ఆ తర్వాత ఒక స్పూన్ కోకోనెట్ ఆయిల్, రెండు స్పూన్ల పంచదార వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫేస్ కి బాగా పట్టించి.. సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. గట్టిగా రబ్ చేస్తే పంచదార వల్ల ముఖంపై దద్దర్లు, గీతలు వస్తాయి. కాబట్టి మెత్తగా మర్దనా చేసుకోవాలి. ఈ ప్యాక్ బాగా ఆరిన తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖంపై ఉండే మలినాలు, ట్యాన్, డెడ్ స్కిన్ సెల్స్ పోతాయి.

ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు: ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ఎండ వల్ల చర్మంపై ఉన్న ట్యాన్ కూడా పోతుంది. అయితే వెంటనే రిజల్ట్ కనిపించకపోయినా డ్రై చేస్తూ ఉండే తప్పకుండా ఫలితం ఉంటుంది.

నలుపు పోతుంది: కొబ్బరి నూనె, పంచదార ఫేస్ ప్యాక్ ముఖానికి స్క్రబర్ లా పని చేస్తుంది. ట్యాన్ ని పోగొడుతుంది. కాబట్టి ముఖంపై ఉండే నలుపు పోయి.. తెల్లగా అవుతుంది. అలాగే కొబ్బరి నూనె వల్ల ఫేస్ కి తేమ అందుతుంది. పొడి బారకుండా కాపాడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ వల్ల నలుపు పోయి ముఖం మళ్లీ సాధారణ స్థితికి వస్తుంది. అలాగే అందంగా మారుతుంది.

నువ్వులతో ఆరోగ్యానికి నవ్వులు

ప్రస్తుతం ఇప్పుడు అందరూ ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో బరువు తగ్గేందుకు రక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది వైద్యులను సంప్రదించి.. మెడికేషన్ తీసుకుంటున్నారు. కానీ వీటితో దీర్ఘకాలికంగా అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. అదే నేచురల్ టిప్స్ ను పాటిస్తే కనుక ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఈజీగా బరువు తగ్గొచ్చు. కానీ కాస్త సమయం పడుతుంది. బరువు పెరగడం సింపుల్ కానీ.. తగ్గడం చాలా కష్టం. బరువు తగ్గాలనుకునే వారు జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ కి దూరంగా ఉండాలి. హెల్తీ డైట్ మెయిన్ టైన్ చేస్తూ చక్కగా ఎక్సర్ సైజ్ చేస్తే నెల రోజుల్లోనే మీకు మంచి ఫలితం కనిపిస్తుంది.

అలాగే బరువు తగ్గాలని ఒక్కసారే తిండిని తగ్గించకూడదు. కొద్ది కొద్దిగా తగ్గిస్తూ ఉండాలి. లేదంటే ప్రాణానికే ప్రమాదం. బరువు తగ్గేందుకు మనం చాలా రకాల టిప్సును తెలుసుకున్నాం. ఇప్పుడు వంటింట్లో లభ్యమయ్యే నువ్వులు కూడా బరువు తగ్గేందుకు మనకు హెల్ప్ చేస్తాయి. నువ్వుల్లో రెండు రకాలు ఉంటాయి. ఒకటి నల్లవి మరొకటి తెల్లవి. ఈ రెండింటిలో కూడా పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. క్యాల్షియం, ఐరన్, జింక్, ఫైబర్, మెగ్నీషియం, ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ లభ్యమవుతాయి. ఇక నువ్వులతో మనకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాం.

బరువు తగ్గుతారు: నువ్వుల్లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. ఇవి జాబీలో కొవ్వును కరిగిస్తుంది. నువ్వులతో చేసిన ఆహారం కొద్దిగా తిన్నా.. పొట్ట నిండిన ఫీలింగ్ కలుతుంది. దీంతో త్వరగా ఆకలి వేయదు. ఇతర ఆహారంపై కూడా ధ్యాస మళ్లదు. కాబట్టి ఈజీగా బరువు తగ్గుతారు.

జీర్ణ శక్తి పెరుగుతుంది: నువ్వులు తినడం వల్ల జీర్ణ సమస్యలు ఉండవు. నువ్వుల్లో ఉండే ఫైబర్ తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తాయి. కాబట్టి ఆహారం నిల్వ ఉండదు. కొవ్వు పేరుకుపోదు.. కాబట్టి ఉదర సమస్యలు ఉండవు. మలబద్ధకం సమస్య కూడా తగ్గతుంది. ప్రేగులు కూడా శుభ్ర పడతాయి.

మతి మరుపు ఉండదు: నువ్వుల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నువ్వులు తింటే మతి మరుపు సమస్య తగ్గుతుంది. నాడీ వ్యవస్థ పని తీరు చక్కగా ఉంటుంది.

రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి కాబట్టి బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీని వల్ల ఇతర వ్యాధులతో పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది.

గుండెకు మంచిది: నువ్వుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె హెల్తీగా ఉండేలా చూస్తాయి. అలాగే బ్రెగ్గిజర్డ్స్ ని తగ్గిస్తాయి.

రక్త హీనత సమస్య తగ్గించుకోవచ్చు: నువ్వుల్లో జింక్, ఐరన్ అనేవి పుష్కలంగా ఉంటాయి. కాబట్టి నువ్వులు తింటే రక్త హీనత సమస్య దరి చేరకుండా చూసుకోవడమే కాకుండా.. రక్త హీనత సమస్యను కూడా తగ్గిస్తుంది.

పీరియడ్స్ లో నొప్పులను తగ్గిస్తుంది: చాలా మందికి పీరియడ్స్ లో నడుము నొప్పి, పొత్తి కడుపులో నొప్పి వంటి వస్తూ ఉంటాయి. ఇలాంటి సమయంలో నువ్వు, బెల్లం కలిపి తింటే ఆ నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు.

కొన్ని కూరలను తరచూ తినడం వల్ల ఆరోగ్య ఇబ్బందులు

కూరగాయలు, ఆకు కూరలు తినడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్న విషయం తెలిసిందే. నాన్ వెజ్ కంటే కూరగాయల్లోనే ఎక్కువగా పోషకాలు, విటమిన్స్, మినరల్స్ అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. అలాగే మంచి పోషకాలు కూడా శరీరానికి అందుతాయి. కాయ కూరలు, ఆకు కూరలు తింటే ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతూంటారు. కానీ కూర గాయల్లో కొన్ని రకాలు తీసుకుంటే మాత్రం కొన్ని సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి గురించి తెలియక మనం తరచూ వండుకుంటూ ఉంటాం. ఇప్పుడు చెప్పే కూరగాయలను కాస్త పక్కకు పెడితే మాత్రం చాలా మేలు కలుగుతుంది.

క్యాప్సికం: క్యాప్సికం తింటే మంచిదే కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. క్యాప్సికంను ఎక్కువగా తింటే కడుపులో మంట వంటి సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది.

బ్రోకలీ: బ్రోకలీని ఎక్కువగా ఫిజ్జా, సలాడ్స్ వంటి వాటిల్లో ఉపయోగిస్తారు. కొంత మంది వాష్ చేసుకుని పచ్చిగా కూడా లాగించేస్తారు. ఇలా తినడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. థైరాయిడ్ స్థాయిలను బ్రోకలీ పెంచుతుంది. మల బద్ధకం కూడా వస్తుంది.

బ్రస్సెల్ స్ప్రౌట్స్: ఇవి చూడటానికి చిన్నగా గుంబ్రగా క్యాబేజీ మాదిరగా ఉంటాయి. వీటిని తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గ్యాస్, కడుపులో ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొనాలి.

సెలరీ: సెలరీ వినియోగం కూడా ఈ మధ్య బాగా పెరిగింది. ఆరోగ్యానికి మంచిదే అయినా ఇది ఎక్కువగా తీసుకుంటే మాత్రం అనే సమస్యలను ఫేస్ చేయాల్సి ఉంటుంది. వీటిల్లో క్రిమి సంహారక మందుల వినియోగం ఎక్కువగా ఉన్నట్టు పలు పరిశోధనల్లో తేలింది.

మొక్క జొన్న: మొక్క జొన్న ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ మొక్క జొన్న తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయట. అంతే కాకుండా బరువు కూడా పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు.

బంగాళా దుంపలు: చాలా మందికి ఇష్టమైన వాటిల్లో బంగాళా దుంపలు కూడా ఒకటి. వీటిని తింటే వాతవ వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా వీటిలో పిండి పదార్థం ఎక్కువగా ఉంటాయి. అలా తినడం వల్ల బరువు పెరగడంతో పాటు షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయి.

పైన చెప్పిన కూరగాయలు అప్పుడప్పుడు తీసుకుంటే పర్వాలేదు కానీ.. తరచూ తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

శుక్రవారం 20వ వార్డు పెద వాల్తేరు కాగితాల వారి వీధి 96 సచివాలయం పరిధిలో మద్ది దుర్గాబాయి ఇంటిదగ్గర డ్రైనేజ్ నిండు పొవడం వల్ల వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలి రెడ్డి కంప్లైంట్ అవ్వడం జరిగింది వెంటనే డ్రైనేజ్ సిబ్బందితో వెళ్లి పరిశీలించి శనివారం మిషన్ తీసుకొచ్చి చేయిస్తామన్మా అని చెప్పి రావడం జరిగింది.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఇది చూసి ఓర్వ లేని వారు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పెరుగు బజారు నుండి గాంధీ సెంటర్ వరకు అలాగే రైల్వే స్టేషన్ వరకు మూడున్నర కోట్ల రూపాయలతో రోడ్డ విస్తరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ రోడ్డ విస్తరణ సమయంలో ఇళ్ల స్థలాలను కోల్పోయిన వారికి మంత్రి అమర్నాథ్ టీడీఆర్‌లను గురువారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డ విస్తరణ పనులకు సహకరించిన స్థానికులకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. విస్తరణ సమయంలో ఇళ్కద నివసిస్తున్న వారికి కొంత ఇబ్బంది కలిగినా, రోడ్డ నిర్మాణం పూర్తయితే శాశ్వత ప్రయోజనాన్ని పొందుతారని చెప్పారు. వాస్తవానికి 2015 నుంచి ఈ రోడ్డ విస్తరణ పనులు చేపట్టాలని భావించినా అప్పటి ప్రభుత్వం చొరవ చూపలేకపోయింది అని అన్నారు. అంతే కాకుండా సుమారు 990 గృహాలను 22 ఏ జాబితాలో చేర్చడం వలన స్థానికులు చాలా ఆందోళనకు గురయ్యారని అమర్నాథ్ అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించిందని ఆయన చెబుతూ, రోడ్డ విస్తరణ సమయంలో స్థలాలు కోల్పోయిన వారికి గతంలో 1:2 పద్ధతిలో నష్ట పరిహారం చెల్లించే వారిని, కానీ తమ ప్రభుత్వం 1:4 పద్ధతిలో పరిహారం చెల్లిస్తున్నామని, ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అమర్నాథ్ వివరించారు. అంతేకాకుండా రెండు కోట్ల రూపాయల వరకు ప్రక్చర్‌ల్ కాంపెన్సేషన్ కూడా అందజేస్తున్నా మని ఆయన వివరించారు. ప్రస్తుతం 86 మందికి టీడీఆర్లు అందజేశామని, మరొక వారం రోజుల్లో మిగిలిన 53 మందికి కూడా ఇవి అందజేస్తామని మంత్రి చెప్పారు.

ఇదిలా ఉండగా నూకాల అమ్మవారి ఆర్చి నుంచి పూల్బాగ్ మీదుగా పూడిమడక వరకు 60 అడుగుల రోడ్డ నిర్మిస్తున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే 35 కోట్ల రూపాయలతో మంచినీటి ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని, కొత్తూరులో సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో పార్కును అభివృద్ధి చేస్తున్నామని, అలాగే అనకాపల్లి పట్టణంలో 20 లక్షల రూపాయలతో ఓపెన్ జమ్ము ఏర్పాటు చేస్తున్నామని, ఏ ఎమ్ ఎల్ కాలేజ్ నుంచి కూంప్రం వెళ్లే రహదారిలో సుమారు మూడు కోట్ల రూపాయలతో టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మించనున్నామని, సుమారు పది కోట్ల రూపాయలతో నూకాలమ్మ అమ్మవారి అలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. అలాగే 16 కోట్ల రూపాయలతో అనకాపల్లిలోని ప్రధాన రహదారులను విస్తరిస్తున్నామని, దీంతోపాటు నగర సుందరీకరణ పనులు కూడా చేపడుతున్నామని ఆయన చెప్పారు. అనకాపల్లి ఆసుపత్రిని 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సిటి స్కాన్ ను కూడా ఆసుపత్రిలో అందుబాటులో తీసుకురానున్నామని అమర్నాథ్ వివరించారు.

కాగా, 550 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజ్, హాస్పటల్ ఏర్పాటు చేయడానికి అన్ని అనుమతులు తీసుకువస్తే, ఈ ప్రాంతానికి చెందిన కొంతమంది కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని, ఇది ఎంతవరకు సమంజసం? అని అమర్నాథ్ ప్రశ్నించారు. తాను అనకాపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్కరిని వేధించలేదని, ప్రభుత్వం కూడా అభివృద్ధికి అడ్డు చెప్పలేదని, అయితే స్థానికంగా ఉన్న కొంత మంది పెద్ద మాటలు చెప్పేవారు, అభివృద్ధినిరోధకులుగా మారి, మెడికల్ కాలేజిని ఇక్కడ నిర్మించనివ్వకుండా చేశారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన వారిని ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా ఖాతరు చేయకుండా, అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని మంత్రి అమర్నాథ్ పిలుపునిచ్చారు. అలాగే అభివృద్ధిని కాంక్షించి పనిచేసే వారిని అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని అమర్నాథ్ కోరారు.

అమృత్‌సర్ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ అగ్నిప్రమాదంలో నలుగురు మృతి

అమృత్‌సర్‌లోని మజితా రోడ్‌లోని ఓ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఓ మహిళతో సహా నలుగురు మృతి చెందారు. దాదాపు ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో పెద్ద మొత్తంలో రసాయనాలు నిల్వ ఉంచారు. ఈ నేపథ్యంలో విషాదం మరింత ఎక్కువగా ఉండవచ్చని అంచనా. అయితే, ఈ సంఘటనకు ఖచ్చితమైన కారణం గురించి అధికారిక ధృవీకరణ లేదు. ప్రమాదం జరిగినప్పుడు ఫ్యాక్టరీలో కొన్ని పనులు జరుగుతుండగా మంటలు చెలరేగడంతో కార్మికులు లోపలే ఉన్నారు. నిన్న అర్ధరాత్రి నుండి నిరంతరంగా మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు ప్రారంభించగా, ఈరోజు తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో మంటలు పూర్తిగా ఆర్పివేయబడ్డాయి. 13 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెచ్చినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

అమృత్‌సర్ జిల్లా అగ్నిమాపక అధికారి దిల్‌బాగ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 3:30 గంటలకు మంటలు చెలరేగాయి. డ్రమ్ముల్లో మద్యం నిల్వ ఉండడంతో ఫ్యాక్టరీ లోపల పేలుళ్లు సంభవించాయి. దాదాపు 14 అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగి మంటలను ఆర్పేందుకు 4 గంటల సమయం పట్టింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించగా మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. అగ్నిప్రమాదానికి గల కారణాలను, దాని వల్ల జరిగిన నష్టాన్ని తెలుసుకోవడానికి పోలీసు బృందాలు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నాయని పోలీసు అధికారి తెలిపారు.

అమృత్‌సర్ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం, నలుగురు మృతి, పలువురు గల్లంతయ్యారు. అమృత్ సర్‌లోని మజితా రోడ్‌లోని ఓ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించి, ఒక మహిళతో సహా కనీసం నలుగురు మరణించారు.

సమత కళాశాల వృక్ష శాస్త్ర అధ్యయన యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాల B.Sc విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో భాగంగా కలకత్తాలో ఉన్న ఆచార్య జగదీష్ చంద్రబోస్ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. సుమారుగా 273 ఎకరాలు ఉన్న ఈ గార్డెన్ లో 1400 రకాల మొక్కలు మరియు 24 కొలనులున్నాయని, అరుదైన విక్టోరియా ఆమెజోనికా తామర పువ్వులు, అనేక కొమ్మలు కలిగిన తాటిచెట్లు, రోజ్ గార్డెన్, హెర్బెరియం మ్యూజియం, రాక్ బర్డ్ హౌస్ ఉన్నాయి. అంతేకాకుండా సుమారు గా 250 సంవత్సరాల వయస్సు కలిగి 4.67 ఎకరాల్లో విస్తరించిన మర్రిచెట్టు ఈ గార్డెన్ కి మరో ప్రత్యేకత. గ్రీన్ హౌస్, గ్లాస్ హౌస్ చూసి వాటి ఉపయోగాలు విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ అధ్యయన యాత్రలో కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు రాజ ప్రవీణ గారు విద్యార్థులకు వృక్ష జాతి గురించి వివరించి వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

అంతేకాకుండా పురాతన చరిత్ర కలిగిన విక్టోరియల్ మహల్ ని కూడా సందర్శించారు అందులో అప్పటి రాజులు వాడిన అనేక రకములైన వస్తువులను విద్యార్థులు తిలకించారు. ఈ అధ్యయన యాత్ర లో పాల్గొనడం వల్ల మేము ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నామని ఇవి మా యొక్క చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలియజేశారు. 25 మంది విద్యార్థులు ఈ అధ్యయన యాత్ర లో పాల్గొన్నా రు. వృక్ష శాస్త్ర అధ్యయన యాత్ర ముగించుకుని వచ్చిన విద్యార్థులను కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

ముత్యాలమ్మ పాలెం లో గడపగడపకు మన ప్రభుత్వం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా ఋణమాఫీ,ఆసరా వంటి వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు.అలాగే ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వింటూ సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేసారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పరిపాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ఎన్ని అరాచకాలు చేశారో ప్రతి ఒక్కరూ చూశారన్నారు. కానీ జగనన్న కులమతాలు, ప్రాంతాలు తదితర బేధాలు చూడకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, సచివాలయం కన్వీనర్ బొంది అచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, గొర్రివాన్సిపాలెం సర్పంచ్ గొర్రి గోపి అమ్మలు, కలపాక ఎంపీటీసీ నప్ప ప్రభ సన్యాసిరావు, కో ఆప్షన్ మైపలపల్లి అప్పన్న, ఈవోఆర్డి రమేష్, ఏవో రాంబాబు, హౌసింగ్ ఏఈ రెడ్డి , పంచాయతీరాజ్ ఏఈ గండి రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షణ్ముఖ, ఆర్ఇసిఎస్ ఏఈ శేష సాయి, సురడా ముత్యాల రావు, సురడా చిన మసేను, సురడా మసేను, నల్ల మసేను, అర్జిల్లి మసేను, బొంది మహేష్, ప్రభుత్వ అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్‌కు సాదర స్వాగతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ విశాఖపట్నం జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు.

వీరికి ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం తహశీల్దార్ కె.జయ, ఇన్‌ఛార్జి డి.టి రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ 2వ రోజు మౌన దీక్ష

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకి నిరసనగా నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో తమ అధినేతపై ఉన్న అభిమానంతో జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు చేపట్టిన మౌన దీక్ష శుక్రవారానికి రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్మెంట్ కింద యువతకు శిక్షణ ఇవ్వడంతో ఎంతోమంది ఉద్యోగాలు పచ్చాయన్నారు. రాజకీయ కక్షతోనే 14 సంవత్సరాలు సుదీర్ఘంగా ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గొర్లి నానాజి, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ,తెలుగు మహిళా అధ్యక్షురాలు దల్లమ్మ దేవి, పట్టణ టిడిపి సెక్రటరీ ఆడారి రమణబాబు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

విజయనగరం: సమాచార హక్కు చట్టం అమలు లోకి వచ్చి ఈ నెల 12 వ తేదీకి 18 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 6 నుండి 12వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించను న్నట్లు జిల్లా సమాచార హక్కు చట్టం నోడల్ అధికారి మరియు డి.ఆర్.ఓ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగించడానికి సృజనాత్మక కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ఇప్పటికే అందరు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ పాఠశాలలలో , కళాశాలల్లో , యూనివర్సిటీలలో విద్యార్థులకు చైతన్యం చేసేలా కార్యక్రమాలను నిర్వహించాలి అన్నారు. జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు కూడా వారి కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డు లను ఏర్పాటు చేయాలని, సంబంధిత రిజిస్టర్లను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి నెల 3 వ శుక్రవారం సమాచార హక్కు చట్టం దినంగా పరిగణించి దరఖాస్తులను, అప్పీళ్ళను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చంద్రబాబుకు మద్దతుగా గర్జించిన యువగళం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): యువతే ఈ రాష్ట్రానికి భవిత అని గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర స్థాయిలో వాయిస్ ఆఫ్ యూత్ పేరిట జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంయొక్క దిశ దశా నిర్ణయించేది యువతనేని, ఈ రోజు యువత మేల్కొని చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని, చంద్రబాబు వంటి విజన్ ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో ప్రతీ ఒక్కరిలో చైతన్యం కల్పించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసారని, ఈ విషయాన్ని యావత్ రాష్ట్ర ప్రజలుగమనించారని అన్నారు. చంద్రబాబు అవసరం ఈ రాష్ట్రానికి ఉందని, రాజకీయాలను డైవర్ట్ చేయడం జగన్‌కు అలవాటని అన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ విజనరీ నాయకుడికి, ప్రజనరీ నాయకుడికి ఉన్న తేడాను రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ తెలుసుకున్నారని అన్నారు. జనసేన నాయకులు గురాన అయ్యలు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణలు మాట్లాడుతూ ఒక అవివేకిని, అసమర్థుడిని, ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని అన్నారు. జిల్లా న్యాయవిభాగం అధ్యక్షులు ఉపాధ్యాయుల రవిశంకర్, తెలుగు యువత పార్లమెంటరీ అధ్యక్షులు వేమలి చైతన్యబాబు, కార్యదర్శి గొలగాన సురేంద్ర, ఐటిడిపి అధ్యక్షురాలు విమలా రాణి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడులు మాట్లాడుతూ నీతిపరులు జైలులో ఉంటే అవినీతి పరులు రాజ్యం ఏలుతున్నారని, జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే దేశపటంలో మన రాష్ట్రం ఉండదని ఆవేదన వ్యక్తం చేసారు. టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ మాదుగుల భానుప్రకాష్, మద్దిల ప్రవీణ్‌లు మాట్లాడుతూ మన రాష్ట్రంలో యువత భవిష్యత్తును తీర్చదిద్దగలిగే శక్తిసామర్థ్యాలు ఒక్క చంద్రబాబుకే ఉన్నాయని, చంద్రబాబు జైలునుండి బయటకు వచ్చేవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. గణపతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది యువతీ యువకులు పాల్గొని తమ గళాన్ని వినిపించి చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు.

నేడు ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు గ్రీవెన్స్

విజయనగరం: రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు శనివారం జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఆయన ఉదయం 10 గంటలకు తన క్యాంపు కార్యాలయం నుంచి జెడ్‌పి అతిథిగృహానికి చేరుకుంటారు. గిరిజనుల సమస్యలపై వినతులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 2.30 వరకు భోజన విరామం. అనంతరం సాయంత్రం 5 గంటలు వరకు వినతుల స్వీకరణ ఉంటుంది. తిరిగి సాయంత్రం 5.10 గంటలకు తన క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

బకాయిల కోసం దేహి అన్న జనసేన

చోడవరం, (విశాఖ సమాచారమ్): గోవాడ చక్కెర కర్మాగారం రైతులకు గత సంవత్సరానికి సంబంధించిన తొమ్మిది కోట్ల రూపాయల బకాయిలను చెల్లిస్తామని నమ్మబలుకుతూ గత వారంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఇప్పటివరకు తమ హామీ నిలబెట్టుకోలేదనీ చెబుతూ చోడవరం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో రైతులతో కలిసి శుక్రవారం ఫ్యాక్టరీకి వెళ్లి బకాయిలు ఇప్పించండి దేహి అంటూ వేడుకున్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ వైద్య సేవలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ ముందుగా శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. అక్కడ వారికి అందుతున్న వైద్య సేవల పై డాక్టర్లతో మాట్లాడారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గం మండలం-5 సమీక్షాసమావేశం నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవస్వామి కల్యాణ మండపంలో జెసిఎస్ మండలం-5 (51,53,54 వార్డులకు) సంబంధించి సమీక్షాసమావేశం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్,స్థాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని, ఈశ్వరరావు, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, బర్మత్ అలి,వావిలపల్లి ప్రసాద్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, 53వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట రెడ్డి, మండల ఇంచార్జ్‌లు కృష్ణారావు మాస్టర్, అమర్ రెడ్డి, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, నూకరాజు, సీనియర్ నాయకులు చిరంజివి, షేఖ్ బాబ్జి, ఏ.అప్పారావు, జ్ఞానేశ్, రమణమ్మ, దమయంతి, రత్నం, లక్ష్మణ్, సుశీల, వరలక్ష్మీ, జయ, జాన్సీ, రాము, శంకర్, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి

అమ్మ జన్మనిస్తుంది
అక్క అనురాగమిస్తుంది
చెల్లి ప్రేమపంచుతుంది
చెలియ అనుభూతినిస్తుంది
భార్య జీవితం పంచుకుంటుంది
పార్వతీదేవి శక్తినిస్తుంది
లక్ష్మీదేవి సిరిసంపదలిస్తుంది
సరస్వతి జ్ఞానసంపద ప్రసాదిస్తుంది
భూదేవి పాపాల్ని మోస్తుంది
ప్రకృతి మాత ఆయుర్వేదాన్నిస్తుంది
అటువంటి స్త్రీ మూర్తిని, నిందించటం
అవమానించి పైశాచికత్వం
అశ్శత్యాలు విరచి
దైవత్వాన్ని చూడటం
దైవంలా కొలవటం మన విధి!

- జి.ఎస్.కె. సాయిబాబా

తెలుగుదేశం జనసేన పార్టీల వల్ల రాష్ట్రానికి ఏ ప్రయోజనం ఉండదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం జనసేన పార్టీలు వలన రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. పవన్ కళ్యాణ్ ఒకప్పుడు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని, ఆ తర్వాత విడిపోయి, మళ్లీ ఇప్పుడు పొత్తు కుదుర్చుకోవడాన్ని చూస్తే వీడొకులు తీసుకున్న వాళ్లు మళ్లీ పెళ్లి చేసుకున్నట్టుగా ఉందని, వీరిది అక్రమ సంబంధం అని వ్యాఖ్యానించారు. స్థానిక రింగ్‌రోడ్‌లో ఉన్న కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ రెండు పార్టీల వలన రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూరదని అమర్నాథ్ ఎమర్కొంచారు. ఇలాంటి వారు ఎంతమంది కలిసి వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఢీకొనలేరని, ఆయన చెబుతూ జగన్మోహన్ రెడ్డి జెండా కింద బతుకుతున్న మనం, వచ్చే ఎన్నికల్లో ఆ జెండానే విజయ పతాకంగా ఎగరేయాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ బలహీన పడింది కాబట్టే. ఆ పార్టీకి తాను బలం ఇస్తున్నానని పవన్ కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అమర్నాథ్ అన్నారు.

అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి అభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాలు సరికాదని అన్నారు, అనకాపల్లికి రావాల్సిన మెడికల్ కాలేజ తరలిపోవడానికి, షుగర్ ఫ్యాక్టరీ మూత పడడానికి కారకులు ఎవరో ప్రజలకు తెలిసిన అన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి అమర్నాథ్ కష్టపడుతున్నారని అన్నారు. అనకాపల్లి ఇంత ప్రశాంతంగా ఉండడానికి కారణం మంత్రి అమర్నాథ్ అని, ఆయనను తిరిగి గెలిపించి, ఇంతకన్నా ఉన్నత స్థానంలో ఉంచాల్సిన బాధ్యత మనందరం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలన్నీ ఒక్కటై వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఓడించలేరని, వచ్చే ఎన్నికల్లో విజయం మనదేనని చెప్పారు. ఎన్నికల మరో ఐదు నెలల్లో రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పని చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గ ప్రజలను అక్కున చేర్చుకున్నారని, పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు తన సొంత డబ్బులు కూడా ఇస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరితోందని, అందువలన అనకాపల్లి ప్రజలు అమర్నాథ్ పట్ల కృతజ్ఞతగా ఉండి, ఆయన విజయానికి దోహదపడాలని కోరారు.

కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు మాట్లాడుతూ అమర్నాథ్ అనకాపల్లిలో అడుగుపెట్టిన తర్వాతే వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు గౌరవం లభించిందని అన్నారు. పదవులు రాలేదని ఎవరు బాధ పడద్దని, కష్టపడి పనిచేసే వారందరికీ పదవులు లభిస్తాయని అన్నారు.

కసింకోట మండలం పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్

మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి, జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపిని గెలిపించకపోతే మనమంతా ఉత్సవ విగ్రహాలుగా మారిపోతామని అన్నారు. ఓటు అడిగే హక్కు మనకే మాత్రమే ఉందని, జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఎంపీపీ కలగా లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని,ను అనకాపల్లిలో అమర్నాథ్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనదే అని అన్నారు. కలగా గుప్తయ్య నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యం, విద్యకు జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, నూకాంబిక గుడి ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, గొల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మి నరసింహారావు, దేవాలయాల ఛైర్మన్‌లు, కన్వీనర్‌లు, గృహసారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంను సద్వినియోగం చేసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా మంజూరైన గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్‌ను శుక్రవారం విశాఖ లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంటు సభ్యులు క్యాంపు కార్యాలయంలో విశాఖలో ఉన్న పలు ప్రాంత మత్స్యకారులకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసిపిఅర్బన్ సమన్వయ కర్త ఎంవిఎ సత్యనారాయణ సంబంధిత అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవిఎ మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్ళు సమయంలో రాకపోకలకు గ్లోబల్ పొజిషన్ సిస్టమ్ దోహద పడుతుందని, నిర్దేశించిన గమ్యానికి నేరుగా చేరడానికి వీలుగా ఈ యొక్క సిస్టమ్ ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా కొత్త జాలరి పేట,పెద్ద జాలరి పేట, జాలరి ఎండాడ, వనవానిపాలెం, మూల పాలెం గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి ముగ్గురు వ్యక్తులకు చొప్పున 15 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరము మత్స్య సంయుక్త సంఘాలకులు జి.విజయ మాట్లాడుతూ యొక్క గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జిపిఎస్) ప్రభుత్వ సబ్సిడీ 75% శాతం కాగా మిగతా 25 శాతం లబ్ధిదారుని వాటాగా చెల్లించి యూనిట్ మంజూరు చేయడం జరిగిందని కనుక ఈ యొక్క గ్లోబల్ పొజిషన్ సిస్టమును ప్రతి ఒక్క మత్స్యకారులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమములో మత్స్య శాఖ సహాయ సంచాలకులు విజయ్ కృష్ణ, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి మురళి మరియు వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అప్పలరాజు, గురుమూర్తి మరియు ఇతర మత్స్యకారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుదేశం జనసేన పొత్తుతో వైసీపీ చిత్తుచిత్తు అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఒక్క కల్తీ మద్యంలోనే వేల కోట్ల రూపాయల అవినీతికి జగన్ రెడ్డి అండ్ కో పాల్పడ్డారు అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. 2024ఎన్నికల్లో వైకాపాకు, జగన్ మోహన్ రెడ్డికి డిపాజిట్లు కూడా దక్కవు అని అన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే అవినీతి వైకాపా మంత్రులను జైలుకి పంపిస్తాం అని హెచ్చరించారు. కల్తీ మద్యం, ఇసుక మాఫియా, భూ మాఫియాలపై పోరాడుతున్నాడు అనే చంద్రబాబు పై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని అన్నారు. శుక్రవారం పట్టణంలోని 81వ వార్డు, రామా నాయుడు పేటలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు.టీడీపీ - జనసేన పొత్తుతో వైకాపా చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయం అని అన్నారు.80శాతం మంది వైకాపా మంత్రులకు, ఎమ్మెల్యేలకు డిపాజిట్లు కూడా దక్కవు అని దేశంలో అన్ని సర్వేలు చెబుతున్నాయి అని అన్నారు.వైకాపా పాలనలో ఆంధ్ర రాష్ట్రం చీకటి ప్రదేశ్ గా మారిందనీ ఆరోపించారు.చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోలారపు త్రినాథ్, ఆళ్ళ రామచంద్రా రావు, మారిశెట్టి శంకర రావు, తలారి కాశి నాయుడు,వేదుల సూర్య ప్రభా, జామి రాజు,ఆకుల నానాజి, సాలాపూ నాయుడు, వేగి కృష్ణా, వానపల్లి కోటేశ్వర రావు, భాను చంద్ర అఖిల్, తిప్పాన అప్పారావు, కాండ్రేగుల చిన్నా, మొయ్యా నూకరాజు, జొమ్మల బాబూ రావు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు ఎస్సై నియామక పరీక్షలు విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర వహించారు

కైలాసగిరి, (విశాఖ సమాచారమ్): ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వర రావు సారథ్యంలో పరేడ్ కమాండర్ వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీకి గౌరవ వందనం చేశారు. పరేడ్‌ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళి కృష్ణ మాట్లాడుతూ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు ఎస్సై నియామక పరీక్షలు విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర వహించారని ఈ సందర్భంగా అభినందించారు.

లా అండ్ ఆర్డర్ సమస్యలు ఇతర బందోబస్తు విధులో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాత్ర ప్రముఖ మైనదని, ప్రతి స్పందన తీరు బాగుందని తెలిపారు. రానున్న స్మృతి పరేడ్ నిర్వహణకు తగిన సాధన చేయాలన్నారు.

జిల్లా ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ విని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్ మరియు అరవింద్ కిషోర్, ఆర్ఎస్సైలు అదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే మన ముఖ్యమంత్రి లక్ష్యం : కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా ఆరోగ్య భద్రతే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డు NGGOS కాలని, విద్యుత్ నగర్ డా॥ వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిథిగా కె.కె రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. అనేక వ్యాధులను ఈ వై.యస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకంలోకి చేర్చడం జరిగిందని, ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైనా కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. ఒకవేళ ఆ వైద్యం ఆరోగ్యశ్రీలోకి రాని ఎడల హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్లు సీఎం కార్యాలయానికి సబ్మిట్ చేస్తే సి.యం.ఆర్.ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండలం-3 అధ్యక్షులు కటుమూరి సతీష్, జోనల్ కమిషనర్ విజయ లక్ష్మి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, మండల అధ్యక్షులారు జి.వి.రమణి, JCS మండల కన్వీనర్లు బలుసు జగదీశ్, మురళీకృష్ణారెడ్డి, వసంతల అప్పారావు, డైరెక్టర్లు పాండవ శ్రీను, రాయుడు శ్రీను, సీనియర్ నాయకులు బొడ్డేటి కిరణ్, బల్లా శ్రీను, హరిపట్నాయక్, శేషు, శ్యామల, అంబటి సైలేష్, యం.సునీల్, కె.చిన్నా, హరి, నేపాల్ శ్రీను, గణపతి, రాము, పాల్, జీవీఎంసీ అధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఏపీడబ్ల్యూజే ఎలక్ట్రానిక్' నూతన కార్యవర్గాన్ని అభినందించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గానికి మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందనలు తెలియజేశారు. స్థానిక రింగ్ రోడ్డులో గల వై.సి.పి కార్యాలయంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే పట్టణ నూతన ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులు శెలపరశెట్టి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు భీమరశెట్టి నూకేష్‌లు మంత్రి అమర్నాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొయిలాడ చంద్రశేఖర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు విడివి కొండలరావు, ఏపీ యూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి వై.వి రమణబాజీలు పాల్గొన్నారు.

అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది : దాడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అన్ని దానాలకంటే అన్నదానం మహోన్నత మైనదని అనకాపల్లి వైకాప పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. శ్రీ వినాయక ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కస్సా వీధిలో విశ్వ బ్రాహ్మణులు నెలకొల్పిన శ్రీ విశ్వకర్మ భగవాన్ వినాయకుడిని శుక్రవారం రత్నాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయన్ని సాదరంగా ఆహ్వానించి శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం ఐదు వేల మందికి ఏర్పాటైన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని రత్నాకర్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాలకంటే అన్నదానం మహోన్నత మైనదని, భక్తులు, ప్రజలు అందరూ పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని రత్నాకర్ ఆకాంక్షించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది స్వామి వారి ఆశీస్సులతో 18రోజులపాటు ఉత్సవాలు వైభవంగా జరుపుతున్నామని చెప్పారు. 21వ రోజున స్వామి వారి అనుపు ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు ఇన్చార్జి కొణతాల భాస్కరరావు, 81వ వార్డు ఇన్ ఛార్జి పీలా, అనకాపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజబాబు, అనకాపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ముత్తర్తి గంగారావు, కోటిపల్లి శ్రీను, తణుకు రవికుమార్, శాంత్యాన సతీష్, సంతోష్, పండూరి గణేష్ బాబు, భీశెట్టి వరకుమార్, భీశెట్టి సత్య, అమ్మోజు శ్రీను, అళ్ల ప్రవీణ్ కుమార్, పలకా కానులు, మళ్ల రామచంద్ర రావు, కొణతాల పరదేశి నాయుడు, రేబాక ఇంద్రకుమార్, దాడి శ్రీను, విల్లూరి శేఖర్, కర్రి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలోనూ విశేష ఆదరణ

పాడేరు/జీ మాడుగుల, (విశాఖ సమాచారమ్): జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ వాకపల్లి గ్రామంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శాసనసభ్యులు వారు వెళ్ళిన ప్రతి గడపలోనూ సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గడప గడపలోనూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందిన సాయాన్ని గణాంకాలతో సహా వివరించే ప్రయత్నం చేశారు భాగ్యలక్ష్మి . ఈ సందర్భంగా స్థానికులు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. డ్రైనేజి, తాగునీటికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి గడపలనూ ఆదరణ కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వాన్నే మళ్లీ గెలిపించుకోవాలనే తపన తాపత్రయం వారి నుంచి వ్యక్తం అవుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రజల స్వయంగా చెబుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి. మాడుగుల జడ్పిటిసి డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, నుర్మతి వైస్ ప్రెసిడెంట్ గడుగు వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొర్ర సోంబాబు, మణుగూరు బాలన్న, ఎంబరి పోతురాజు, ఒంపూరు హేమ సుందర్ , జి.మాడుగుల మండల నాయకులు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండలాధ్యక్షులు నర్మాని మత్స్యకొండ నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాది సన్యాసి దొర, బొయితిలి సర్పంచ్ లస్సంగి మల్లన్న, గెమ్మెలి సర్పంచ్ సీదరి కొండబాబు సింగర్య ఎంపిటిసి చిట్టిబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురబంగి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాంగి రామకృష్ణ, పాంగి ఆంధ్రయ్య, యువ నాయకులు ప్రశాంత్, మండల సేవాదళ్ అధ్యక్షుడు బి బాలయ్య, సచివాలయ కన్వీనర్లు ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మీపడాల్, కన్వీనర్ వంతల రమణ, సీనియర్ నాయకులు వలసయ్య, నరసింహమూర్తి, జి.మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు కాండ్రేగుల సత్య నారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా ఉపాధ్యక్షులు డాక్టర్ డి.డి.నాయుడు పాల్గొని సభ్యులను ఉద్దేశించి డెంగ్యూ వ్యాధి వ్యాధికి కారణమైన డెంగ్యూ వైరస్ ఈడిస్ ఇజిప్టి అనే దోమ కాటు ద్వారా శరీరంలోకి వ్యాపిస్తుందని, ఇది తీవ్రతరమ అయితే తెల్ల రక్త కణాలు, ఎర్ర రక్త కణాలు క్షీణిస్తాయని శరీరంలో ప్లేట్లెట్స్ రెండువేల కంటే తక్కువ ఉంటే వెంటనే డాక్టర్స్‌ను సంప్రదించి ప్లేట్లెట్ వృద్ధికి జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే ప్రాణాలకే ప్రమాదమని డా॥ నాయుడు సూచించారు. ఈ వ్యాధి నివారణకు కుటుంబ సభ్యులు పరిశుభ్రత పాటించాలని, సీసాలో గాని, బకెట్లు, కుండీలు, బైర్లు, కాళీ కొబ్బరి చిప్పలు లేకుండా ప్రతి రోజు గమనించాలని, వర్షాకాలంలో వర్షాలు రావడంతో ఇంటి పరిసరాలు గమనించి తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని, అశ్రద్ధ చేస్తే ఈ వ్యాధి ప్రబలే ప్రమాదం ఉందని, డాక్టర్ నాయుడు తెలిపారు. అనకాపల్లి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు యళ్లపు సాంబ శివ, ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఎంవీ లోవరాజు, భీశెట్టి టాటా, కోరాడ మల్లేష్, కాండ్రేగుల ఆదిబాబు, కాండ్రేగుల వెంకట నూరి, శిలపరిశెట్టి భాస్కరరావు, కొణతాల ఆది, నాగేశ్వరరావు, సూరిశెట్టి జగ్గారావు, ఏరమిడ్ ఆర్గనైజర్ కాండ్రేగుల నూక రామలింగస్వామి, కైనర్ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థతోనే సుపరిపాలన

పాడేరు, (విశాఖ సమాచారమ్): గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు పాలన మరింత చేరువైందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం నుర్మతి గ్రామ సచివాలయాన్ని భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2000 మంది జనాభా ఉన్న పంచాయతీలకు ప్రత్యేక గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలందరికీ పాలనను మరింత చేరువు చేసింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇదివరకు ప్రజలు సమస్యల పరిష్కారం కోసం మండలాలు, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో తమ తమ గ్రామ పంచాయతీల పరిధిలోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఏ సమస్య అయినా గ్రామ సచివాలయం లోనే పరిష్కరించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి ఈ వ్యవస్థను రూపొందించారని చెప్పారు. దీనికి అనుసంధానంగా గ్రామ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి సంక్షేమ పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జడ్పిటిసి డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, నుర్మతి వైస్ ప్రెసిడెంట్ గడుగు వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ నాయుడు , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొర్ర సోంబాబు, మణుగూరు బాలన్న, ఎంబరి పోతురాజు, ఒంపూరు హేమ సుందర్, జి.మాడుగుల మండల నాయకులు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండలాధ్యక్షులు నర్మాని మత్స్యకొండ నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాది సన్యాసి దొర, బొయితిలి సర్పంచ్ లస్సంగి మల్లన్న, గెమ్మెలి సర్పంచ్ సీదరి కొండబాబు సింగర్య ఎంపిటిసి చిట్టిబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురబంగి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాంగి రామకృష్ణ, పాంగి ఆంధ్రయ్య, యువ నాయకులు ప్రశాంత్, మండల సేవాదళ్ అధ్యక్షుడు బి బాలయ్య, సచివాలయ కన్వీనర్లు ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మీపడాల్, కన్వీనర్ వంతల రమణ, సీనియర్ నాయకులు వలసయ్య, నరసింహమూర్తి, జి. మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

వైకాపాకు పెంకులరాజు రాజీనామా

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ చిలువూరి వెంకట రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం మధ్యాహ్నం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2013 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటుండగా పాదయాత్రకి తూర్పుగోదావరి జిల్లా తుని ప్రాంతానికి వచ్చినప్పుడు పార్టీపై అశక్తులై ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. అప్పట్నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో గ్రామస్థాయిలో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశానని, కానీ ఈనాటికీ పార్టీ అధిష్ఠానం గాని, స్థానిక పార్టీ నాయకుల నుంచి ఎటువంటి గుర్తింపు లభించలేదని అవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరినప్పుడు తనతో పాటు వచ్చిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటదని హామీ ఇచ్చానని కానీ వారికి న్యాయం చేయలేకపోయా అనే బాధ ఈనాటికీ వెంటాడుతోందని అన్నారు. పార్టీ కోసం పనిచేసే అన్ని విధాలుగా నష్టం వాటిలిందని అన్నారు. ఇటువంటి పార్టీలో గుర్తింపు దక్కనప్పుడు ఆ పార్టీలో కొనసాగాలని అనుకోవట్లేదని పెంకుల రాజు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులకు పంపించనున్నట్లు చెబుతూ తన అనుచరులతో మాట్లాడి తన రాజకీయ భవిష్యత్తు ఏ పార్టీతో నడవాలో దనరాలో ప్రకటిస్తానని చెప్పారు. తన అనుచరులతో కలసి ఏ పార్టీలో చేరేది కొద్ది రోజుల్లో ప్రకటిస్తానని త్వరలో అందరూ సమావేశం కానున్నామని రాజు తెలిపారు. దయుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువంటి ఒత్తిడి చేయొద్దని వేడుకున్నారు. ఇప్పటివరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

అరుకు కాఫీకి ప్రపంచ గుర్తింపు

పాడేరు, (విశాఖ సమాచారమ్): సెప్టెంబర్ నెల 25 నుండి 28న బెంగుళూరులో జరిగిన 5వ ప్రపంచ కాఫీ సదస్సులో పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో పండించిన పంటకు మంచి గుర్తింపు వచ్చింది. కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా మినుములురు కాఫీ బోర్డ్ కార్యాలయంలో 9వ అంతర్జాతీయ కాఫీ దినోత్సవం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాఫీ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ ఇన్‌చార్జ్ సముల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాఫీ రైతులకు 9 వ అంతర్జాతీయ కాఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపాడాం జరిగింది. మొన బెంగుళూరులో సెప్టెంబర్ నెలలో 25 నుండి 28 వరకు జరిగిన 5 వ ప్రపంచ కాఫీ సదస్సులో మన ప్రాంతం నుండి పాల్గొన రైతులు ఈ సదస్సులో కాఫీ సాగు పద్ధతులు,నాణ్యమైన కాఫీ తయారీ మరియు మార్కెటింగ్‌లో తమ మెలుకువలు గుర్తింపు అవగాహన చేసుకొన్నారు.మన ప్రాంతం నుండి పండించిన కాఫీ 134 నమునాలపై సైన్ కప్ అవార్డు -2023 పోటీలకు పంపడం జరిగింది. ఈ పోటీలో ఆంధ్ర రాష్ట్ర నుండి మొదలగును కెటగిరీలలో అవార్డులు కైవసం చేసుకొన్నారు. అరబికా పార్మ్మెంట్ కేటగిరీలో మొదటి బహుమతి కీల్లో అశ్విని కప్పాడ గ్రామం, రెండవ బహుమతి కూడ రామారావు కరకపుట్టు గ్రామం, 5వ బహుమతి కుట్టముగి స్వామి నాయుడు, కె.తడిపుట్టు గ్రామం, అరబిక నేచురల్స్ కేటగిరీ లో 5వ బహుమతి సంకు అర్జున రావు, డి కొత్తురూ గ్రామ వారికి వచ్చిదాని తెలిపారు. తరవాత ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన కాఫీ రైతులకు కాఫీ బోర్డ్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు చేతులు మిదిగా బహుమతి మరియు పాత్రలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ సాముల రమేష్, కాఫీ బోర్డ్ అధికారులు, ఐటీడీఏ కాఫీ సిబ్బంది, కాఫీ రైతులు పాల్గొన్నారు.

నక్కపల్లి గడపగడపకులో ఎమ్మెల్యే బాబురావు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు నక్కపల్లి గ్రామంలోని వేవర్స్ రాజీవనగర్ కాలనీ వెంకట నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన చిరునవ్వుతో అందర్నీ ఆప్యాయతగా పలకరించారు ప్రభుత్వ నుంచి వచ్చే ఎటువంటి పథకాలైనా అర్హులై ఉండి అటువంటి వారికి రానిచో తమని అడగాలని సూచించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి వారి బాధలను తెలుసుకున్నారు. పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న నాడు-నేడు పాఠశాలలో పురోగతి బడిలో పెట్టే మధ్యాహ్న భోజనం పథకం గురించి అడిగారు అలానే జగనన్న సురక్ష పథకం మొదలైన వాటి గురించి వివరించి డాక్టర్స్ మన గ్రామానికి వచ్చి మీకు కావాల్సిన అన్నీ పరీక్షలు చేస్తారని వివరించారు. వాటిని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ప్రవేశ పెట్టలేని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి జగన్ పేదల పక్షపాతి అయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ వై.రత్నం, వైస్ ఎంపీపీ నానాజి, సర్పంచ్ జయరత్నకుమారి, పార్టీ ప్రెసిడెంట్ కీరం నర్సింహ మూర్తి, గొర్ల బాబురావు, లోడగల చంద్రరావు, శేషారత్నం, సూరకానుల గోవింద, కొండబాబు, బంగారాజు, రమణ, బొల్లం బాబ్జి, మండల అధికారులు, ఎమ్.ఆర్.వో అంబేద్కర్ సీతరామరాజు, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో పద్మనాభరాజుపేట, బయ్యవరం ఉభయ గ్రామాల్లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. గణపతి ఉత్సవ వేడుకల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలు గురువారం రాత్రి ఫ్లడ్ లైట్ల కాంతుల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 30 జట్లు పాల్గొనుండగా మొదటిరోజు అరు జట్లు పాల్గొన్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు మొగలపల్లి గణేష్, చంద్రగిరి నాని తెలిపారు. మొదటి రోజు రాత్రి విద్యుత్ కాంతుల్లో అరు జట్ల మధ్య హోరా హోరీగా సాగిన ఈ కబడ్డీ పోటీల్లో పూల్ ఫైనల్‌లో యలమంచిలి మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం జట్టు విజేతగా నిలిచినట్టు నిర్వాహకులు తెలిపారు. అలాగే శుక్రవారం రాత్రి నుంచి జరిగే పోటీల్లో గాజువాక, అనకాపల్లి, అల్లూరి, డీ ఎల్ పురం, దార్లపూడి, వెంకీ పాలెం, సత్యవరం, సైతారుపేట, ఏటికొప్పాక గ్రామాలకు చెందిన జట్లు పాల్గొంటాయని వారు తెలిపారు. స్థానిక గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఫ్లడ్ లైట్లు కాంతుల్లో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. వచ్చిన క్రీడాకారులకు కమిటీ సభ్యులు అని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గొన్నాబత్తుల శివ, మొగ్గా గోవిందరావు, పూటకూటి శేఖర్, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, గింజి శ్రీనివాసరావు, జెర్రిపోతుల వెంకట్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రచారం దిశగా గృహ సారథులు, వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు పయనించాలని ఈనెల 11న ప్రారంభం అవునన్నా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

2024 అసెంబ్లీ ఎన్నికల్లో కన్వీనర్లు, గృహసారథులు పాత్ర వైఎస్సార్‌సిపి గెలుపునకు కీలకమని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజక వర్గం వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు వెంకోజిపాలెం, సీఎం ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ 20, 21, 28 వార్డుల సచివాలయ జెసిఎన్ కన్వీనర్ల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రానున్న 5, 6 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యములో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించే దిశగా 175 స్థానాలకు 175 స్థానాలు గెలవాలని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిచేదిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే తూర్పు నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, కనుక ఈ నెల 11వ తేదీ నుండి 20 తేది వరకు 40 రోజులు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్క సచివాలయ వాలంటీర్లు గృహసారథులు, కన్వీనర్లు సమిష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ లు తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికార పార్టీపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పేర్కొన్నారు. కనుక రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించే దిశగా ప్రతి ఒక్క గృహ సారథులు వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రములో వండుల రవీంద్ర బాబు, వైసీపీ నగర అధ్యక్షులు కొలా గురువులు, మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు మువ్వల లక్ష్మి సురేష్, పల్లా అప్పలకొండ, వార్డ్ వైసీపీ అధ్యక్షులు మధుపాడ రవికుమార్, పల్లా అప్పలకొండ, ఏపిఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు, తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాబిరెడ్డి, పేర్ల విజయ్ చందర్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళల సచివాలయ కార్యదర్శులు, గృహసారాదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదల పేట్ల ఆరోగ్య సంజీవని -జగనన్న ఆరోగ్య సురక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయ పట్టుకొని నడిపించి, జనం ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే బృహత్తరమైన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం విదితమే అన్నారు. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకి మంచి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రంలో పల్లె పట్టణాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టి నైపుణ్యం కలిగిన వైద్యులను ఏర్పాటు చేసామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం నిర్మించలేని విధంగా 15 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాను ప్రాతినిధ్యం వహించిన భీమిలి నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టడంతో పాటు రాష్ట్రం మొత్తం మీద ఆయుర్వేద వైద్య కేంద్రం ఆనందపురం మండలం శొంఠ్యాంలో నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, నాయకులు కూడా బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం లక్ష్మీపురం పంచాయతీలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసారు. అలాగే సుదీర్ఘ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైద్యులు, వైద్య బృందం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్

స్పందించని అధికారులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మద్దిలపాలెం 22వ వార్డు మంగాపురం కాలనీలో స్థానిక ప్రజల్ని, చిన్నపిల్లల్ని, గర్భిణీలను అలాగే స్థానిక ప్రజలందరినీ ఇబ్బంది పెడుతూ సెల్ నెట్వర్క్ టవర్ నిర్మిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తున్న ప్రజలు ఈ సెల్‌టవర్ నుండి వచ్చే రేడియేషన్ వలన అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉన్న కారణంగా ఈ సెల్ నెట్వర్క్ నిర్మించకూడదని ధర్నాలు చేస్తున్నారు. ప్రజలకు అండగా ఉండవలసిన అధికారులు ఆ సెల్ నెట్వర్క్ టవర్ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్నారు అని స్థానికులు వాపోయారు. ఆ సెల్ నెట్వర్క్ టవర్‌ను ఆరంభంలోనే ఆపివేయాలని స్థానిక ప్రజలందరూ ప్రభుత్వ అధికారులను, సచివాలయ సిబ్బందిని, మీడియా వాళ్ళని కోరుతున్నారు. ఈ సెల్ నెట్వర్క్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే ఆపివేయకపోతే ప్రజలందరూ కలిసి ధర్నాలను కొనసాగిస్తారని తమ బాధను మీడియాకు తెలియజేసుకున్నారు.

నూతన భవనంలోనికి జిల్లా కోర్టు

విజయనగరం: జిల్లా కోర్టును ఫుల్ బాగ్ లోనున్న ఎం.ఆర్.పి.జి.బాయ్స్ హాస్టల్ భవనం లోనికి మార్చు చేసినట్లు జిల్లా జడ్జి బి. సాయి కల్యాణ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5 నుండి జిల్లా కోర్టుతో పాటు అన్ని కోర్టుల కార్యకలాపాలు ఫుల్‌బాగ్‌లోనున్న 3 అంతస్తుల భవనంలోనే జరుగుతున్నాయని తెలిపారు.

రోజుకి 2-3 గంటలు
రియల్ ఎస్టేట్ కంపెనీకి మీ ఖాళీ సమయంలో ఫోను/ఇంటర్‌నెట్/ఇతర పద్ధతుల ద్వారా పని చేసుకోవచ్చు
మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం
ఎటువంటి అర్హతలు/అనుభవం అవసరం లేదు
హబ్బరి శిక్షణ/సహకారం అందించబడును.
9948848245
ఇప్పుడు మీ దగ్గరలోనే
గృహిణులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు
రిటైరైనవాళ్ళు, అనుభవజ్ఞులు, విద్యార్థులకు మంచి అవకాశం
ఒక కాల్ మీ జీవితాన్నే మార్చేస్తుంది

ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రెండవ రోజు కూడా వైద్య శిబిరానికి పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గురువారం ఉదయం వైద్య శిబిరాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సందర్శించారు. ఉద్యోగులకు, విద్యార్థులకు అందిస్తున్న వైద్య పరీక్షలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పలు వైద్య పరీక్షలను స్వయంగా చేయించుకున్నారు.

న్యూట్రిషన్ ఫోకస్డ్ ఫిజికల్ ఎగ్జామినేషన్ విధానంలో ఎటువంటి రక్త పరీక్షలు నిర్వహించకుండా వ్యక్తి ఆరోగ్యాన్ని పరీక్షించి తగిన సూచనలు వైద్యులు, పోషకాహార నిపుణులు అందించారు. రెండు రోజుల్లో నిర్వహించిన వైద్య శిబిరానికి 200 మంది బోధన సిబ్బంది, సుమారు 250 మందికిపైగా విద్యార్థులు హాజరై ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ డొమైన్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఏ.లీలారాణి, ఆచార్య ఏ.కె.ఎం పవార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
శ్రీ కాశీ విశ్వేశ్వర ప్రత్యేక యాత్ర స్పెషల్
12 రోజులు 22 క్షేత్రములు
తేది: 20-01-2024 శనివారం రాత్రి గం॥ 10-30 ని॥లకు రవీంద్రనగర్ బస్టాప్ వద్ద నుండి బస్సు బయలుదేరును
1. అరసవిల్లి
2. శ్రీకూర్మం
3. శ్రీముఖలింగం
4. పూరి
5. కోణార్క్
6. పాణ్డి గోపాలం
7. భవనేశ్వర్ పంచరాజా తిప్పలే
8. కటక్ ఛండీమాత గుడి
9. కోలకత్తా సిటీ
10. గయ
11. బుద్ధగయ
12. కాశీ
13. వ్యాసకాశీ
14. కాలభైరవ గుడి
15. బిర్లా మందిర్
16. దుర్గాలమ్మ గుడి
17. గవ్వాలమ్మ గుడి
18. పంకజ శివాలయ పశుపతినాథ్ గుడి
19. తులసి మానస్ మందిర్
20. శ్రీదేవి మందిర్
21. అయోధ్య
22. ప్రయాగ & త్రివేణి సంగమం
2x2 పుష్‌బ్యాక్ బస్సు టిక్కెట్ వెల చక్కరికి: రూ॥ 9,500/-
స్లీపర్ బస్సు టిక్కెట్ వెల చక్కరికి: రూ॥ 13,500/-
(భోజనం: టీ, టిఫిన్, మధ్యాహ్నం: భోజనం, రాత్రి: టిఫిన్ తో కలుపు)
యాత్రకు వచ్చువారు మీ యొక్క సీటు ముందుగా రిజర్వు చేసుకోవలెను.
ఇట్లు
ఆర్గనైజర్: పంతుల వెంకటపరమణ శాస్త్రి
శ్రీ సిద్ధివినాయక మందిరం, ఆదర్శనగర్.
సెల్: 9347832461, 9390141147
గమనిక: తీర్థయాత్రలకు వచ్చువారు లగ్జేజ్ చెల్లించి సీటు రిజర్వ్ చేసుకోవలెను మరియు రిజర్వ్ అయిన తర్వాత లగ్జేజ్ తిరిగి ఇవ్వబడదు. యాత్రలు చేయువారు యాత్రబయాన్ని చెప్పినట్లు వరవలెను పిలువైన వచ్చువారు చేరాడు. మీ తరోగ్య రీత్యా మందులు మీ వెంట తీసుకొని రావలెను. భోజనమునకు పళ్లెము, గ్లాసు తీసుకొని రావలెను. మీ సామాన్లు మీరే భద్రపరచుకోవలెను. దేవాలయం దర్శన భర్చులు, ప్రవేట వాహనము, రూములు భర్చులు యాత్రికులే భరించవలెను.
బి. సత్యనారాయణ, S/o. గౌరిపట్టపు బాబ్జి Gold Appraiser సెల్: 98499 22907
బాబ్జి జ్వాలయలల వర్క్సు
బంగారం, వెండి కి.డి.ఎమ్. నగలు అత్యధరపై తయారు చేయబడును.
దొర్ నం. 4-5, మండపేటగార్, పాతపట్టణం, పాలకొండ్రపురం, విజయనగరం-40
సిల్వర్ ఆర్నమెంట్స్ & లక్ష్మీ స్టోర్స్.

Sugar Free Fitearly | నడిపయస్సులకు బహు శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052
Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676